ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

ENTERED
Entered

అక్టోబర్ 24, 2010

గనిలో పని

దిన దిన గండం

హ్యాపీ బర్త్‌డే

(2010 అక్టోబర్ 24 నుంచి 2010 అక్టోబర్ 30 వరకు)

జి.జశ్వంత్
అక్టోబర్25
వరలక్ష్మి-నారాయణరావు
రాణిగారితోట-విజయవాడ

కె.ఉదయ్‌బాల
అక్టోబర్24
సరస్వతి-శ్రీహరి
కొల్లాపూర్-మహబూబ్‌నగర్

భవానీ భాషిత
అక్టోబర్
లక్ష్మి-జగదీశ్వరరావు
అనకాపల్లి

ఎమ్.సుగంధిని
అక్టోబర్28
సునీత-సుబ్బరామయ్య
ఎన్.జి.ఓ కాలనీ-కడప

టి.దీవక్
అక్టోబర్25
రమాదేవి-కనకాచారి
బాలాజీనగర్-సికింద్రాబాద్

దీపిక
అక్టోబర్
శ్రీలత-ప్రభాకర్
ఉప్పల్-హైదరాబాద్

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా,
బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020

ENTERED

మనలో మాట

ఇల్లు!



మనిషికీ, ఇంటికీ ఉన్న సంబంధ బాంధవ్యం ఇప్పటిది కాదు. ఇల్లు కేవలం తలదాచుకోవటానికే కాదు, అది మన నిత్య వ్యవహారాలకు, సామాజిక సంప్రదింపులకు శాశ్వత చిరునామా. ఇల్లు మనిషికి, మనిషి ఉనికికీ ఒక సజీవ సాక్ష్యం. 'ఇంటిని చూసి, ఇల్లాలిని చూడు' అని మనకొక సామెత ఉంది. దానికి రెండు అర్థాలు. ఏదైనా ఒక ఇంటి అమరికనూ, నిర్వహణనూ చూసి, ఆ ఇంటివారి పద్ధతిని, పరపతిని కొంత అంచనా వేయొచ్చనేది ఒక అర్థం. తొలుత సొంత ఇల్లు ఏర్పర్చుకొని, తరువాత ఇల్లాలిని తెచ్చుకోవాలని- వివాహార్హులైన యువకులకు జ్ఞానబోధ చేయడం రెండవది. ఇది చైనాలాంటి దేశంలో తప్ప మన దగ్గర సాధ్యం కాదు, అత్యంత సంపన్నులకు తప్ప.

కొందరికి సంపదను ప్రదర్శించుకొనే సాధనం ఇల్లు. తమ పెత్తనాన్ని చాటుకోవడానికి కూడా ఇల్లు పనికొస్తుంది. జమిందార్ల భవంతులు, దొరల గడీలు ఇలాంటివే. అక్కడ జరిగే ఎంతటి అకృత్యమయినా బయటికి పొక్కదుమరి. పాత జమిందార్లు, దొరలు పోయారు. కొత్తవాళ్లు పుట్టుకొచ్చారు. అంబానీలు, ముఖ్యమంత్రుల ముద్దుల తనయుల తరహా అన్నమాట.

మన స్వాతంత్ర్య సార్వభౌమ దేశంలో దాదాపు 30 కోట్ల మందికి సొంత కొంప లేదు. పది లక్షల మంది పిల్లలు రోడ్లమీదే తలదాచుకుంటున్నారు. కానీ, ఇదే దేశంలో సంపన్న పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ తన భార్య, ముగ్గురు పిల్లల కోసం రూ.4500 కోట్లతో 27 అంతస్థుల అత్యాధునిక వసతులు ఉన్న భవంతిని నిర్మించాడు. మొదటి ఆరు అంతస్థులూ వాహనాలకోసమట! అక్కడ 160 కార్లు పార్కు చేయవచ్చు. మూడు హెలీకాప్టర్లు ఒకేసారి ల్యాండు అవ్వొచ్చు. 50 మంది హాయిగా కూర్చొని చూసే సినిమా థియేటరు, యోగా సెంటరు, డ్యాన్స్ స్టూడియో, జిమ్, అత్యాధునిక స్నాన గదులూ... ఈ అన్నింటి నిర్వహణకు 600 మంది సిబ్బందీ...! మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పుత్రరత్నం వైభోగం కూడా ఇందుకు ఏమాత్రం తీసిపోలేదని ఇటీవల పత్రికలు సచిత్రంగా బయటపెట్టాయి. 31 ఎకరాల్లో రూ.250 కోట్లతో ఆయన నిర్మించుకున్న ఇల్లు నిజంగా 'రాజా' ప్రసాదమే!

జాతిసంపదను తమ తాతల సంపదగా కబళిస్తున్న అనేకమంది ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలూ ఇంద్రభవనాల్లాంటి ఇళ్లల్లో సర్వసౌఖ్యాలూ అనుభవిస్తున్నారు. పేదలను మాత్రం ఇందిరమ్మ ఇళ్లంటూ రుణాల ఊబిలోకి దించేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి రెండు గదుల ఇంటిలోనే నివాసం ఉండడం నిరాడంబరతకు చిహ్నం. ఆ రాష్ట్రంలోని మంత్రులూ అదే పద్ధతిలో జీవిస్తారు. త్రిపురలోనూ కేరళలోనూ అదే సంప్రదాయం. మన రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఏళ్ల తరబడి రోడ్డెక్కి నినదిస్తున్నా పాలకులు చెవికెక్కించుకోవడం లేదు. వారు గాఢనిద్ర నుంచి మేల్కొనేదాకా చెవినిల్లు కట్టుకొని పోరాలి, పోరాడాలి. ఇల్లో, ఇంటి స్థలమో ఇవ్వకపోతే- ఇంటిదారి పట్టిస్తాం సుమా! అని హెచ్చరించాలి!

★

ఈ సంచికలో....

టపా	...	2
ఈ పేజ్	...	3
వికాసం	...	6
రుచి	...	7
కవిత్వమ్	...	8
చిన్ని కథ	...	9
సీరియల్	...	10
అట్టమీది కథ	...	14
కథ	...	18
కొత్త పుస్తకాలు	...	20
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

మార్పును వేగిర పరిచిన 'తీర్పు'

చూద్దామా ... 12

చుట్టేద్దాం... మూడు రాష్ట్రాల సరిహద్దులు

... 21

స్ఫూర్తి ప్రదాత సి.ఆర్.రావు



నాటి స్నేహం...

అట్టమీది కథగా.. ఈ బుక్ ఈజీ క్లిక్.. ద్వారా సైన్స్ టెక్నాలజీ మహత్తు ఉదంతాన్ని మాముందు ఆవిష్కరింపజేసిన రచయితకు మా అభినందనలు. ప్రపంచ పొట్టి వ్యక్తి పొట్టిగా ఉంటే ఉన్నాడు. కాని గిన్నిస్ వరల్డ్ రికార్డు కెక్కాడు. రాజమౌళి.. పితృఅమావాస్య.. వెంకటేష్ కవితలు భావగర్భితంగా ఉన్నాయి. పక్షుల ఆసుపత్రి వివరాలు 'తెల్సా'లో చదివి అబ్బురపడ్డాము. కొరియా వెళ్ళినవారిని ప్రధానంగా ఆకర్షింప జేసేది 'సియోల్' అనీ మాకవగతం ఐంది. 'స్వర్ణయుద్ధం' కథ బావుంది. చిన్నారులలో ఉండే కొరికే అలవాటును మాన్పించే ప్రయత్నం చెయ్యాలన్న 'వికాసం' స్కెచ్ అనుసరించతగినదే. 'బాలనేస్తాలు'లో 'చేసేద్దాం' బావుంది. 'మనలో మాట'.. నిజమేకదా.. అన్నీ మిధ్య అనుకుంటే 'నాది' అని అనుకున్నదేదీ లేదని చెప్పిన శిష్యుడి మాటే వేదవాక్కనిపించింది.

నేమాన సుభాష్ చంద్రబోస్,
శ్రీకాకుళం.

సుందర సియోల్

సుందరసీమ సియోల్ విశేషాలు అలరించాయి. వ్యాపార కేంద్రమైన కొరియాలో సియోల్ టవర్ – హన్‌నది అపూర్వమైన మార్కెట్లు ఆధునిక హోటల్స్ చూస్తేనే మహా ఆనందం కలుగుతుంది.

ఆచార్య నూతినారాయణరావు,
గడ్డి అన్నారం, హైద్రాబాద్.

సర్వాంశ శోభిత సంచిక

ఆదివారం అనుబంధం పాఠకుల్ని అక్షర వెలుగులలో తన్మయుల్ని చేసి మరో కొంగొత్త ప్రపంచంలోకి తోడ్కొని వెళ్లిందనే చెప్పాలి. ఎందు చేతనంటే ఈవారం సకుటుంబ సపరివారం ఎవరికి వారే వారి అభిరుచికి తగిన శీర్షికనందుకొని ఆనందడోలికల్లో ఓలలాడారు. ఈవారం 'స్ఫూర్తి' శీర్షికలో రచయిత కేతు విశ్వనాథరెడ్డి గారి అభిప్రాయ వివరణాత్మక వ్యాసం 'నీతుల రీతులు చెప్పిన రస్సెల్, ఒనీల్ అంటూ అలనాటి ప్రఖ్యాత రచయిత బెట్రండ్ రస్సెల్. ప్రముఖ పాత్రికేయుడు జాన్‌రీడ్ ప్రియస్నేహితుడు ఒనీల్ అభిప్రాయాలతో గురజాడ మొదలగువారి అభిప్రాయాల్ని కలగలిపిన అక్షరస్ఫూర్తి ఎంతో సాహిత్యపరంగా వుంది. కవర్‌స్టోరీ ఈ బుక్ ఈజీ క్లిక్‌లో ఈనాటి మేటివిద్య సంపద నిధిగా విద్యార్థిలోకానికి లభించిన అద్భుత వరం. ఈ అద్భుతాల సంకేతం వివరణాత్మక వ్యాసం ప్రశంసనీయం. రుచిలో చిలగడదుంప బొబ్బట్లు కొబ్బరి కోవా, సొరకాయ హల్వాలు వా...రుచి భేష్.

వి.డి.ఎన్.సీతారామారావు,
విజయవాడ.

చైతన్యానికి మార్గదర్శకాలు

చదువు కవిత్వంలో సంబంధం లేని చదువు జీవితం, బాధలు, కష్టాలు, సమాజం వీటికి సంబంధించిన అంశాలు అక్షర రూపంలో పేర్చినపుడు కవితలు, కథలు, నవలలు మొదలగునవి పుట్టుకొస్తాయి. ఉద్యమకారుల చైతన్యానికి మార్గదర్శకాలుగా ఉంటాయి. పాఠ్యపుస్తకాలకంటే సాహిత్య గ్రంథాల ఆవశ్యకత సమాజానికి అవసరం. బెర్ట్రాండ్ రస్సెల్ రాసిన కొన్ని పుస్తకాలు గురించి కేతు విశ్వనాథరెడ్డి పరిచయం చేసిన తీరు, విశ్లేషణ బాగుంది. గురజాడ, రావిశాస్త్రి, కొడవటిగంటి రచనలు సమాజంలో చాలా మందిని ప్రభావితం చేశాయి. స్ఫూర్తి ద్వారా రచయితలను పరిచయం చేసిన కేతు విశ్వనాథ రెడ్డి ధన్యవాదాలు.

టి. శ్రీరామమూర్తి, గాజువాక

స్వర్ణయుద్ధం కథ కదిలించింది

అనువాద కథ అయితేనేమి! ఎంతగా కదిలించిందో!! పని లేకపోతే పస్తులుండవలసిన పరిస్థితి నుంచి బయటపడడానికి భీముడు శవాల వంటిమీద బంగారాన్ని వెతికే పనిలో పడతాడు. భార్య ఆ పని వద్దని ఎన్నిసార్లు చెప్పినా మరి ఏ పనీ లేకపోతే ఏం చేయమంటావని ఎదురు ప్రశ్నించడం గుండెలను పిండివేస్తుంది. చివరకు ఆ శవం మూలంగానే చేతి వేళ్లను పోగొట్టుకొని అటు రాళ్లు కొట్టే పనికి పనికిరాకుండా పోతాడు.

ఎం.వి. పాండు, విశాఖ.



వావ్!! పక్షుల ఆసుపత్రా!

ఈవారం తెల్సాలో పక్షుల ఆసుపత్రి గురించి చదివి ఆశ్చర్యపోయాం. నిజంగానే ఆ ఆలోచనే గొప్పది. మనకంటే ఎక్కడ పడితే అక్కడ ఆసుపత్రులున్నాయి. మన తర్వాత కొంచెం పసువులకు హాస్పిటల్స్ కన్పిస్తాయి. మరి పక్షుల సంగతో! గాయపడితే ఇంక అంతే సంగతులు. వాటికి తగ్గితే తగ్గుతుంది. లేకపోతే ఇంక అంతేసంగతులు. కానీ ఢిల్లీలో ఒక వ్యక్తి ఇలా పక్షుల కోసం ఆసుపత్రిని పెట్టి నడపడం గొప్పవిషయం. ఇలా అన్ని ప్రముఖ ప్రాంతాలలోనూ ఏర్పాటు చేయాలి. అప్పుడే పక్షులకు, మనకు మంచిది.

మానికొండ రాధారాణి,
వరంగల్.

★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

ఏ విషయంలోనైనా అతి అనర్థదాయకం. ఇది జగమెరిగిన సత్యం. ఇటువంటి అనర్థమే త్వరితగతిన పెరుగుతోన్న సాంకేతిక ఉపకరణాల విషయంలోనూ వచ్చిపడింది. పెరుగుతున్న కంప్యూటర్, మొబైల్, టీవీలతో పాటు ఇతర గృహోపకరణాల వలన ఎదురవుతోన్న అనర్థం అంతా ఇంతా కాదు. ఇంట్లో వాడే ప్లాస్టిక్ దగ్గర నుండి వాహనాల విడి భాగాల వరకూ అనేకం ఈ కోవలోకే వస్తాయి. ఇలా వ్యర్థంగా పడవేసేవాటి ముద్దుపేరే ఇ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు). ప్రస్తుతం ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా పెను సవాల్‌గా మారింది. ఇన్నాళ్ళూ పాశ్చత్య దేశాలకే పరిమితమైన ఇ-వ్యర్థాల సమస్య ఇప్పుడు భారత్‌ను కూడా పట్టి పీడిస్తోంది. ఈ ఇ-వ్యర్థాలైన కంప్యూటర్లు, కంప్యూటర్ ఉపకరణాలను మట్టిలో కలపగలమా? పూర్తిగా రీసైకిల్ చేయడం సాధ్యమవుతుందా?

ఇ వ్యర్థాలతో అనర్థం

అత్యంత వేగంగా దూసుకుపోతోన్న సాంకేతిక విప్లవంతోపాటు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఉపకరణాల వినియోగము, అనంతరం పక్కనపడేయడమూ అదే స్థాయిలో జరుగుతోంది. కంప్యూటర్ ఉపకరణాలతోపాటు ఇళ్ళల్లో ఉపయోగించే ఫ్రిజ్, ఏసీ, సెల్‌ఫోన్లు, స్టీరియోలు, టోనర్ క్యాట్రిడ్జ్‌లు, బ్యాటరీలు, టీవీలు... ఇలా వెయ్యికి పైగా వివిధ రకాల ఉపకరణాలు ఈ ఇ-వ్యర్థాల కోవలోకే వస్తాయి. వీటిని నష్టపరచడం వలన వాతావరణ కాలుష్యం, నీటికాలుష్యంతోపాటు క్యాన్సర్, చర్మ వ్యాధులు కూడా సంక్రమిస్తున్నాయి. గతంలో ఒక పర్సనల్ కంప్యూటర్ ఆయుర్దాయం సుమారు ఐదేళ్ళుగా చెప్పేవారు. ప్రస్తుతం అది రెండేళ్ళకు తగ్గిపోయింది. కొత్త కొత్త ఉత్పత్తులను పోటీపడి మార్కెట్‌లోకి తెచ్చే కంపెనీలు పాతవాటిని ఏం చేయాలో ఆలోచించడంలేదు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఇ-వ్యర్థాల పెరుగుదల రేటు ఏడాదికి 4కోట్ల టన్నుల మేర వుంది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది పోగవుతున్న ఇ-వ్యర్థాలలో దాదాపు 30లక్షల టన్నులు ఒక్క అమెరికాలోనే ఉత్పత్తవుతున్నాయి. ఇందులో 20శాతం మాత్రమే సరిగా రీసైకిల్ చేయగలుగుతున్నారు. మిగతా మొత్తం వ్యర్థాలను అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు పంపుతోంది. అమెరికా తర్వాతి స్థానంలో చైనా వుంది. అక్కడ ఏటా 23లక్షల టన్నుల ఇ-వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. అమెరికాలో ఏటా 3కోట్ల కంప్యూటర్లను త్యజిస్తున్నారు. ఇందులో చాలా వరకూ భారత్, చైనాల్లోనే డంప్ చేస్తున్నారు. ఒక రకంగా మన దేశం వారికి డంపింగ్ కేంద్రంగా మారింది. కంప్యూటర్లే కాకుండా సెల్‌ఫోన్లు కూడా ఇ-వ్యర్థాలలో ప్రధాన భాగం ఆక్రమించాయి. చైనాలో గత మూడేళ్ళతో పోలిస్తే 2020నాటికి దాదాపు ఏడింతలు సెల్‌ఫోన్ వ్యర్థాలు ఈ కోవలోకి చేరతాయి. ఇది భారత్ విషయానికి వస్తే పద్దెనిమిదింతలు పెరుగుతాయి.

ప్రస్తుతం మన దేశ పారిశ్రామిక ప్రగతితో పోలిస్తే పనికిరాని ఇ-వ్యర్థాలు పెద్ద సమస్యగా మారింది. వీటిలో సెల్‌ఫోన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్‌కండిషనర్ పరికరాలు, టెలివిజన్ సెట్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వంటివి వున్నాయి. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సెల్‌ఫోన్ మార్కెట్‌కు భారత్ అడ్డాగా వుంది. ఏటా 3.2 కోట్ల హ్యాండ్‌సెట్స్ అమ్ముడవుతున్నాయి. తద్వారా ఈ ఇ-వ్యర్థాలు భారత్‌లో కొండలా పేరుకుపోతున్నాయి. 2012 లోపు భారతదేశమే సంవత్సరానికి 8,00,000 మిలియన్ టన్నుల ఇ-వేస్ట్‌తో నిండిపోతుందని నిపుణుల అంచనా. ఈ ఇ-వేస్ట్‌ల మునకలో ప్రస్తుతం ముంబై మొదటి స్థానంలో వుండగా, ఢిల్లీ రెండవ స్థానంలో వుంది. ఒక్క బెంగుళూరులోనే ఏటా 30వేల కంప్యూటర్లు తుక్కుగా మారుతున్నాయి. మనదేశంలో ప్రతి ఏడాదీ 6.2 మిలియన్ టన్నుల ఇ-వ్యర్థాలు పోగుపడుతోంటే, అందులో 1700 టన్నుల వ్యర్థాలు కేవలం సెల్‌ఫోన్ల నుండే వస్తున్నాయి. వీటిలో 2.1 మిలియన్ టన్నుల వరకూ శుద్ధి చేయకుండా అలాగే వుండిపోతుండగా, దేశంలో తయారవుతోన్న కంప్యూటర్లలో 50శాతం వరకు సెకండ్ మార్కెట్‌లో అమ్ముడయ్యేవే అనే వాస్తవం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం- 2007తో పోల్చితే పాత కంప్యూటర్ల ద్వారా వచ్చే వ్యర్థాలు 2020నాటికి దక్షిణాఫ్రికా, చైనాల్లో 400 శాతం, ఒక్క భారతదేశంలోనే 500శాతం పెరుగుతాయి. అంతేకాకుండా ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 4కోట్ల టన్నుల మేరకు ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. చైనా, భారత్, బ్రెజిల్, మెక్సికో దేశాలతోపాటు ఇతర దేశాలలోను ఇ-వ్యర్థాల ద్వారా పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని ఐరాసా పర్యావరణ కార్యక్రమ కార్యనిర్వాహక డైరెక్టర్ ఆఖిం స్టైనర్ తన నివేదికలో వెల్లడించారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సరిగా శుద్ధి చేస్తే విలువైన ముడిపదార్థాలను పొందవచ్చు. పర్యావరణానికీ మేలు జరుగుతుంది. అయితే భారత్ వంటి దేశాల్లో ఈ ప్రక్రియ సజావుగా సాగడంలేదు. ఈ ఉపకరణాలను భాగాలుగా విడదీసి పనికొచ్చేవాటిని విక్రయిస్తున్నారు. మిగతా భాగాలను తగలబెట్టడమో, పాతిపెట్టడమో చేస్తున్నారు. ఈ రెండు విధానాలూ హానికరమైనవే. ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని జరగడంతోపాటు భూమిలో పాతిపెట్టిన భాగాలు విషతుల్యమైన రసాయనాలు భూగర్భజలాల్లో కలుస్తాయి. 'ఇ-వేస్ట్ గైడ్' సర్వే ప్రకారం- భారత్‌లో మహారాష్ట్ర తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోనే ఇ-వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నాయి. ఇక్కడ ఇ-వ్యర్థాల నిర్వహణా వ్యవస్థ సరిగాలేదు. దేశంలో దాదాపు 85 నుంచి 90శాతం రీసైకిలింగ్ ఉత్తరప్రదేశ్‌లోని మొరాబాద్, ముంబాయిలోని ధారవి మురికివాడలు, ఢిల్లీలోని సీలాంపురి వంటి చోట్ల సాగుతోంది. ఈ వ్యర్థాల్లోని హానికరమైన పాదరసం, సీసం వంటి పదార్థాలు ఈ రీసైక్లింగ్ పరిశ్రమల్లో పనిచేసేవారికి హానికరం. ఐరోపా వంటి దేశాల్లో రీసైక్లింగ్ ప్రక్రియ మొత్తం యంత్రాల ద్వారానే జరుగుతుండగా, వర్ధమాన దేశాల్లో ఇలాంటి నియంత్రణలు లేవు. దీనికి కారణాలు లేకపోలేదు. రీసైక్లింగ్‌కు అమెరికాతో పోలిస్తే పదోవంతు ఖర్చుతోనే భారత్‌లో పని జరిగిపోతుంది. దీంతో అనేక అభివృద్ధి చెందిన దేశాలు తమ వ్యర్థాలను ఇక్కడ డంప్ చేస్తున్నాయి. ప్రస్తుతం వీటికి ఎలాంటి నియంత్రణలూ లేవు.

అయితే ఇ-వ్యర్థాల నియంత్రణకు "2010ఇ-వేస్ట్ (మేనేజ్‌మెంట్, హ్యాండ్లింగ్) రూల్స్" అనే చట్టాన్ని మన ప్రభుత్వం రూపొందించింది. ఇది 2011 జనవరి ఒకటి నుండి దేశవ్యాపితంగా అమల్లోకి రానుంది. 1986 పర్యావరణ పరిరక్షణ చట్టం కింద పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ ఈ చట్టాన్ని ప్రకటించింది. ఈ చట్టం ఉల్లంఘనకు పాల్పడినవారి అనుమతులు రద్దు చేసేందుకు చట్టంలో వెసులుబాటు కల్పించారు. అలాగే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను 120రోజులకు మించి ఎవరూ భద్రపరచరాదు. వ్యర్థాలకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన రికార్డులు నిర్వహించాలి. సేకరణ, విక్రయం, రవాణ తదితర వివరాలను నమోదు చేయడం తప్పనిసరి ఆ చట్టం యొక్క సారాంశం. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఇది ఆచరణలో ఏమేరకు విజయవంతం అవుతుందో వేచిచూడాల్సిందే.

-కె.ఎక్స్.రాజు

స్ఫూర్తి

-ప్రొ॥కె.నాగేశ్వర్,
శాసనమండలి సభ్యులు,
రాజకీయ విశ్లేషకులు.

మార్పును వేగిర పరిచిన 'తీర్పు'



నన్ను బాగా ప్రభావితం చేసి నాలో రాజకీయాలపై ఆసక్తి పెంచిన ఘట్టం ఇందిరాగాంధీ విధించిన ఎమర్జన్సీ అనే అత్యవసర పరిస్థితి. అదిలాబాద్ జిల్లా మంచిర్యాలలో నేనప్పుడు ఏడు ఎనిమిది తరగతుల్లో వున్నాను. ప్రతినోటా ఎమర్జన్సీ గురించి ఆంక్షల గురించి వింటుండేవాణ్ని. అప్పట్లో ఆకాశవాణి ఒక్కటే వుండేది తప్ప ఎఫ్ఎం ఛానళ్లు టీవీ ఛానళ్లు కూడా లేవు. ఆకాశవాణిని ఇంగ్లీషులో ఆల్ ఇండియా రేడియో అనేబదులు ఆల్ ఇందిరా రేడియో అంటుండేవాళ్లు. అసలు ఆనాటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత బరూవా 'ఇందిరే ఇండియా' అని కూడా నినాదమిచ్చి తన విధేయతను చాటుకున్నాడు. అలా అలా ఎమర్జన్సి ఇరవై మాసాల పాటు సాగింది. 1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 వరకూ. 1977లో ఎవరూ వూహించని విధంగా ఇందిరా గాంధీ ఎన్నికలు ప్రకటించారు. అప్పటి వరకూ ఆమె మంత్రివర్గంలో సీనియర్ మంత్రిగా వున్న జగ్జీవన్‌రామ్, హెచ్ఎన్‌బహుగుణ, శ్రీమతి నందినీ శతపథి తదితరులు కాంగ్రెస్ నుంచి వైదొలగి కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ(సిఎఫ్‌డి) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రాజకీయంగా నాపై ప్రభావం చూపి నాలో ఆసక్తి పెంచిన మొదటి వార్త అదే నని చెప్పగలను. అంతకు ముందు మా నాన్న పత్రికలు చదవాలని, రేడియో వినాలని చెబితే పట్టించుకోని నాలో ఒక్కసారిగా రాజకీయాసక్తి పెరిగిపోయింది. నిజానికి అదిలాబాదు జిల్లా బెల్లంపల్లిలో హైస్కూలు చదువుతున్న నాకు అందుబాటులో వున్న పత్రికలు, పుస్తకాలు కూడా చాలా పరిమితమే.

అప్పటి నుంచి ఎన్నికల ప్రచారం, ఫలితాలు చాలా జాగ్రత్తగా గమనించడం మొదలు పెట్టాను. ప్రతిపక్షాల కలయికతో ఏర్పడిన జనతా పార్టీ ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యర్థిగా ఢీకొన్నది. అకాలీదళ్, డిఎంకె వంటి పార్టీలతో పాటు సిఎఫ్‌డి కూడా జనతాతో పొత్తుపెట్టుకున్నది. సిపిఎం బయటినుంచే బలపరుస్తానని ప్రకటించింది. ప్రతిపక్ష నాయకులందరినీ ఎమర్జన్సీలో జైలులో బంధించి అప్పుడే విడుదల చేశారు గనక ఎన్నికలలో తనకు గట్టి పోటీ వుండదని ఇందిరాగాంధీ భ్రమపడింది. ఆమె సలహాదారుల వంధిమాగధులు అలాగే నమ్మించారు కూడా. కాని తీరా ఎన్నికలు ప్రచారం ప్రజాస్వామ్య పరిరక్షణ సమరంగా హోరాహోరీగా మారిపోయింది. ఉత్తర భారత దేశంలో జనతా ప్రభంజనంలో ఇందిరాగాంధీ ఆమె కుమారుడు సంజయ్‌గాంధీలు ఓడిపోవడమే గాదు, దేశ చరిత్రలో మొదటిసారిగా కాంగ్రెస్ కేంద్రంలో అధికారం కోల్పోయింది. జనతా ప్రభుత్వం ఏర్పడింది.

ఎమర్జన్సీలో మిగిలిన అన్ని నిరంకుశత్వాలతో పాటు పత్రికా స్వేచ్ఛపైన కూడా ఆంక్షలు విధించబడ్డాయి. వార్తల సెన్సారింగు తర్వాతే విడుదలకు అనుమతించేవారు. దేశంలో నాలుగు వార్తాసంస్థలు వుంటే వాటన్నిటినీ కలిపి సమాచార్ పేరుతో ప్రభుత్వ పర్యవేక్షణలో పనిచేయించారు. ఈ నిరంకుశత్వానికి ఎదురు తిరిగిన పాత్రికేయులపైనా నిర్బంధం సాగింది. అలా జైలుకు వెళ్లిన వారిలో కులదీప్ నయ్యర్ ఒకరు. స్వాతంత్రోద్యమ కాలం నుంచి పత్రికా రంగంలో వుంటూ లాల్ బహుదూర్ శాస్త్రికి పత్రికా కార్యదర్శిగా పనిచేసిన కులదీప్ నయ్యర్ మామ భీమసేన్ సచార్ కూడా స్వాతంత్ర్య యోధుడే. అయినా ఇవేవీ ఆయన అరెస్టును అడ్డుకోలేదు. జైలు నుంచి విడులైన కులదీప్ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 'ద జడ్జిమెంట్' అన్న పుస్తకం రాశాడు. 'ఇందిరాగాంధీ ఎమర్జన్సీ రాజ్యం' అన్నది దీని ఉప శీర్షిక. అప్పటికి నేను ఇంటర్మీడియట్‌కు వచ్చాను. ఎమర్జన్సీ అనంతర ఎన్నికల విజయం వూపులో కులదీప్ నయ్యర్ పుస్తకం ప్రత్యేకంగా సంపాదించి చదివాను. బహుశా నా ఆలోచనలను ప్రభావితం చేసిన మొదటి రాజకీయ పుస్తకం అదే అనుకుంటాను.

ఈ పుస్తకంలో కులదీప్ నయ్యర్ ఇందిరా గాంధీ ఎమర్జన్సీ విధించడానిక వెనుక గల నేపథ్యాన్ని ఆమె సలహాదారులను వారి దుశ్చర్యలను సోదాహరణంగా సాధికారికంగా పొందుపర్చారు. అది అర్థం కావాలంటే నాటి చరిత్రను కూడా నెమరు వేసుకోవలసిందే.

1972 ఎన్నికల్లో రాయ్‌బరేలి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఇందిరా గాంధీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆమెపై పోటీ చేసి ఓడిపోయిన సోషలిస్టు అభ్యర్థి రాజ్‌నారాయణ్

స్వాతంత్రోద్యమ కాలం నుంచి పత్రికా రంగంలో వుంటూ లాల్ బహుదూర్ శాస్త్రికి పత్రికా కార్యదర్శిగా పనిచేసిన కులదీప్ నయ్యర్ మామ భీమసేన్ సచార్ కూడా స్వాతంత్ర్య యోధుడే. అయినా ఇవేవీ ఆయన అరెస్టును అడ్డుకోలేదు. జైలు నుంచి విడులైన కులదీప్ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 'ద జడ్జిమెంట్' అన్న పుస్తకం రాశాడు. 'ఇందిరాగాంధీ ఎమర్జన్సీ రాజ్యం' అన్నది దీని ఉప శీర్షిక. అప్పటికి నేను ఇంటర్మీడియట్‌కు వచ్చాను. ఎమర్జన్సీ అనంతర ఎన్నికల విజయం వూపులో కులదీప్ నయ్యర్ పుస్తకం ప్రత్యేకంగా సంపాదించి చదివాను. బహుశా నా ఆలోచనలను ప్రభావితం చేసిన మొదటి రాజకీయ పుస్తకం అదే అనుకుంటాను.

ఈ పుస్తకంలో కులదీప్ నయ్యర్ ఇందిరా గాంధీ ఎమర్జన్సీ విధించడానిక వెనుక గల నేపథ్యాన్ని ఆమె సలహాదారులను వారి దుశ్చర్యలను సోదాహరణంగా సాధికారికంగా పొందుపర్చారు. అది అర్థం కావాలంటే నాటి చరిత్రను కూడా నెమరు వేసుకోవలసిందే.

అలహాబాదు హైకోర్టులో కేసు వేశాడు.దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ సిన్హా చివరకు ఇందిరాగాంధీ దోషి అని నిర్ధారించి ఆమె ఎన్నికను కొట్టి వేశారు. తన తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లడానికి ఆయన వ్యవధి ఇచ్చినప్పటికీ అసలు దేశ ప్రధాని ఎన్నికనే చెల్లదని చెప్పడం సంచలనం కలిగించింది.అప్పటికే ఇందిరాగాంధీపై అవినీతి ఆరోపణలు, అసంతృప్తి తీవ్ర స్థాయిలో వున్నాయి. జయ ప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో ప్రతిపక్షాల ఉమ్మడి పోరాటం రైల్వే కార్మిక సమ్మె గుజరాత్‌లో కాంగ్రెస్ ఓటమి వంటి పరిణామాలతో ఉక్కిరి బిక్కిరవుతున్న ప్రధానికి ఇది ఆఖరి దెబ్బగా మారింది.ఆ స్థితిలోనే తన దుస్సలహాదార్ల ప్రేరణతో 1975 జూన్ 25వ తేదీ అర్ధరాత్రి దేశవ్యాపితంగా అత్యవసర పరిస్థితి విధించింది. ప్రజల ప్రాథమిక హక్కులు నిలిపివేయబడ్డాయి. ఇందిరాగాంధీ ఇరవై సూత్రాలు ఆమె కుమారుడు సంజయ్ గాంధీ అయిదు సూత్రాల జపం దేశంలో మోతమోగించారు. క్యాబినెట్ వ్యవస్థతో సంబంధం లేకుండా ఇందిరాగాంధీ వంధిమాగధ ముఠా చెప్పిన ప్రకారం దేశ వ్యవహారాలు నడిచాయి. రాజకీయ కార్యకలాపాలకు అవకాశం లేకుండా చేశారు. ఆ కాలంలోనే కులదీప్ నయ్యర్‌ను కూడా అరెస్టు చేసి తిహార్ జైలులో నిర్బంధించారు. నిజానికి ఆయన ఇందిరాగాంధీకి ఒక దశలో సన్నిహితుడైనప్పటికీ ప్రజాస్వామ్యం కోసం నిలబడ్డం వల్లనే జైలు పాలు చేశారు. ఆయనపై మోపిన నేరం ఏమంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర చేయమని ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ముస్లింలను రెచ్చగొట్టినట్టు ఆయనపై కేసు వేశారు. వాస్తవంలో ఎమర్జన్సీ విధించిన మరుసటి రోజున భారత దేశ పరిస్థితిని పాకిస్తాన్‌తో పోలుస్తూ వ్యాసం రాయడమే తన నేరమని కులదీప్ అభిప్రాయం. మొత్తంపైన ఎన్నికలు జరిగి జనతా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది వారాలలోనే కులదీప్ నయ్యార్ 'ద జడ్జిమెంట్ ఇన్‌సైడ్ స్టోరీ ఆఫ్ ఎమర్జన్సీ ఇన్ ఇండియా' పేరిట పుస్తకం విడుదల చేశారు. భారత దేశంలో ఆ తరహా రాజకీయ పుస్తకాలు ఇతోధికంగా రావడానికి అది నాంది పలికిందని చెప్పొచ్చు. పాత్రికేయుడుగా బాగా అనుభవజ్ఞుడైన నయ్యార్ అది వరలోనూ రాజకీయ పరిణామాలపై కొన్ని పుస్తకాలు రాశారు. సాధారణంగా సాక్ష్యాధారాలతో ప్రముఖుల అభిప్రాయాలు వ్యాఖ్యలతో ఆయన రచనలు చేస్తుంటారు. అందుకే అవి రాజకీయ ఆసక్తి గల వారిని ఆకట్టుకుంటాయి.

'ద జడ్జిమెంట్' పుస్తకం ఇందిరాగాంధీ నివాసంలో మొదలవుతుంది. అప్పట్లో టెలిప్రింటర్లు టక్‌టక్‌మని చప్పుడు చేస్తూ నడుస్తుండేవి. ఆమె నివాసంలో టెలిప్రింటర్‌ను వ్యక్తిగత సహాయకుడు గమనిస్తుంటాడు. అలహాబాదు హైకోర్టు తీర్పు రాగానే ఆయన దాన్ని తీసుకుని పరిగెడతాడు. తర్వాత బోలెడు రాజకీయ నాటకం.. మంతనాలు మల్లగుల్లాల తర్వాత ఎమర్జన్సీ విధింపు విషయం రాస్తారు. ఆ పైన దాని వెనక వున్న పరిణామాలను వివరిస్తారు. సంజయ్‌గాంధీ, బన్సీలాల్, ఓం మెహతా, సిద్ధార్థ శంకర్ రే, విద్యా చరణ్ శుక్లా వంటి కొంతమంది మాత్రమే సర్వాధికారాలు చలాయించిన తీరును వెల్లడిస్తారు.ఎమర్జన్సీ అత్యాచారాలను వివిధ రాజకీయ నేతల స్పందనను చెబుతారు. మామూలుగా ఆశ్చర్యం కలిగించే కొన్ని విషయాలు కూడా దానిలో వుంటాయి. ఇవి కొన్ని అతిశయోక్తులని తర్వాత ఇందిర కుటుంబ సభ్యులు చెప్పినా ఆ సమయంలో మాత్రం వాటిని ఎవరూ శంకించలేదు.

జనతా ప్రభుత్వం ఎమర్జన్సీ అత్యాచారాలను విచారించడానికి నియమించిన షా కమిషన్ దర్యాప్తు కూడా అప్పట్లో దేశమంతటా సంచలనం కలిగించింది. దానికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు పత్రికల్లో వస్తుండేవి. కొంత కాలం తర్వాత షా నివేదికను అధికారికంగా విడుదల చేశారు. అంతకు ముందు సాధారణంగా చెప్పుకున్న అనేక వికృతాలు నిజంగానే జరిగినట్టు జస్టిస్ షా అధికారికంగా ధృవీకరించారు. దేశపాలన యంత్రాంగం యావత్తు సంజయ్ గాంధీ చెప్పుచేతల్లో నడిచినట్టు ఆ నివేదిక వెల్లడించిన వాస్తవాలు దిగ్భ్రాంతి కలిగించాయి. సంజయ్ భార్య మేనక (తర్వాత ఆమెను బయటకు పంపించేశారు) తల్లిని విమానాశ్రయంలో సోదా చేసినందుకు కస్టమ్స్ అధికారిని వేధించడం వాటిలో ఒకటి. తుర్క్‌మెన్ గేట్ వద్ద ముస్లింలపై అఘాయిత్యాలు, బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, కిస్సా కుర్సీకా అనే చిత్రం ప్రింట్లు దగ్ధం చేయడం వంటి వివిధ ఉదంతాలు దాంట్లో వుంటాయి. ఇవన్నీ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడే చోట రాజ్యాంగ పరిధిలోనే జరగడం వ్యవస్థ బూటకత్వాన్ని తెలియచేసింది. ఎందుకంటే ఆ రోజుల్లో ప్రాథమిక హక్కుల కోసం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైతే దేశ భద్రత కోసం వాటిని తాత్కాలికంగా పక్కకు పెట్టవచ్చునని ఒక్క జస్టిస్ ఖన్నా మినహా తక్కిన ధర్మాసనమంతా తీర్పునిచ్చింది. ఆఖరుకు జీవించే హక్కుకు కూడా తీసుకోవచ్చని ప్రభుత్వ న్యాయవాది రే వాదించారు. పాత్రికేయులకు ఆసక్తి గొల్పే ఒక వ్యాఖ్య షా నివేదికలో వుంటుంది. ప్రభుత్వం పత్రికలను కాస్త వంగమంటే అవి పూర్తిగా మోకరిల్లాయి అని షా పేర్కొన్నారు. అలా లొంగి పోవడానికి నిరాకరించి జైలు పాలైన సీనియర్ పాత్రికేయుడుగా కులదీప్ నయ్యార్ అందుకే అందరి గౌరవం పొందాడు. ఆయన జడ్జిమెంట్ తర్వాత ఎమర్జన్సీపై అనేక పుస్తకాలకు మార్గదర్శి అయింది.

నాలోనూ ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడాలనే చైతన్యం పెంచింది. తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేస్తున్నప్పుడు వామపక్ష సాహిత్యం చదివాను. వాటిలో బాగా నచ్చినవి చాలా వున్నాయి. అయిదారేళ్ల కిందట అమర్త్యసేన్ సామాజిక న్యాయం విద్య ఆహార భద్రత వంటి అంశాలపై రాసిన పుస్తకం కూడా బాగా నచ్చింది.

★

నన్ను బాగా ప్రభావితం చేసి నాలో రాజకీయాలపై ఆసక్తి పెంచిన ఘట్టం ఇందిరాగాంధీ విధించిన ఎమర్జన్సీ అనే అత్యవసర పరిస్థితి. అదిలాబాద్ జిల్లా మంచిర్యాలలో నేనప్పుడు ఏడు ఎనిమిది తరగతుల్లో వున్నాను. ప్రతినోటా ఎమర్జన్సీ గురించి ఆంక్షల గురించి వింటుండేవాణ్ని. అప్పట్లో ఆకాశవాణి ఒక్కటే వుండేది తప్ప ఎఫ్‌ఎం ఛానళ్లు టీవీ ఛానళ్లు కూడా లేవు. ఆకాశవాణిని ఇంగ్లీషులో ఆల్ ఇండియా రేడియో అనేబదులు ఆల్ ఇందిరా రేడియో అంటుండేవాళ్లు. అసలు ఆనాటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత బరువా 'ఇందిరే ఇండియా' అని కూడా నినాదమిచ్చి తన విధేయతను చాటుకున్నాడు. అలా అలా ఎమర్జన్సీ ఇరవై మాసాల పాటు సాగింది.1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 వరకూ. 1977లో ఎవరూ వూహించని విధంగా ఇందిరా గాంధీ ఎన్నికలు ప్రకటించారు. అప్పటి వరకూ ఆమె మంత్రివర్గంలో సీనియర్ మంత్రిగా వున్న జగ్జీవన్‌రామ్, హెచ్‌ఎన్‌బహుగుణ, శ్రీమతి నందినీ శతపథి తదితరులు కాంగ్రెస్ నుంచి వైదొలగి కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ(సిఎఫ్‌డి) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రాజకీయంగా నాపై ప్రభావం చూపి నాలో ఆసక్తి పెంచిన మొదటి వార్త అదే నని చెప్పగలను. అంతకు ముందు మా నాన్న పత్రికలు చదవాలని, రేడియో వినాలని చెబితే పట్టించుకోని నాలో ఒక్కసారిగా రాజకీయాసక్తి పెరిగిపోయింది. నిజానికి అదిలాబాదు జిల్లా బెల్లంపల్లిలో హైస్కూలు చదువుతున్న నాకు అందుబాటులో వున్న పత్రికలు, పుస్తకాలు కూడా చాలా పరిమితమే.

వికాసం

అబద్ధాలు - అనర్థాలు



కొంతమంది పిల్లలు చాలా సులభంగా అబద్ధాలు ఆడేస్తుంటారు. అసలు అంత చిన్న పిల్లలకు అబద్ధాలాడే అలవాటు ఎలా వచ్చిందని తెగ ఆశ్చర్యపోతుంటాం. విపరీతంగా ఆలోచిస్తాంకూడా. అసలు అటు ఏడు తరాల్లో కానీ ఇటు ఏడు తరాల్లోగానీ ఒక్కరికి కూడా ఇలాంటి అలవాటు లేదని గొప్పలు చెప్పకుంటుంటాం. చిన్న పిల్లల మనస్సు ఖాళీ నల్లబల్ల లాంటిదని చెప్తుంటారే. అలాంటిది వీరిలో ఆ అలవాటు రావడానికి కారణం ఏంటో? దానిని ఎలా వదిలించవచ్చో చూద్దాం.

పాత కాలంలో ఒక జోక్ వుంది. అప్పు ఇచ్చిన సుబ్బారావు అప్పు తీసుకొన్న అప్పారావు ఇంటికొస్తాడు. ఈ విషయాన్ని లోపలినుంచే గమనించిన అప్పారావు తన కొడుక్కు లేనని చెప్పమని మరో గదిలోకి వెళ్లిపోతాడు. సుబ్బారావు లోపలికి రావడము, పిల్లవాడిని అప్పారావు గురించి అడగడము జరిగిపోతుంది. అప్పుడు పిల్లవాడు "మా నాన్న గారు ఇంట్లో లేనని చెప్పమన్నాడండి" అంటాడు. అంతే గుట్టు రట్టవుతుంది. అంతా పిల్లవాడి వల్లే జరిగిందని నాలుగు తిట్లు, రెండు అట్లు ఇచ్చుకుంటాడు అప్పారావు. పిల్లవాడు ఊరుకుంటాడా! నువ్వే కదా నాన్నా అలా చెప్పమన్నావు. నేను సరిగ్గా అలానే చెప్పానంటాడు. తెల్సిన జోకే అయినా ఎన్ని సార్లు చదివినా నవ్వుకుంటూనే వుంటాం. కాకపోతే ఇక్కడో విషయాన్ని గమనించాలి మనం. తండ్రే పిల్లవాడికి అబద్ధాలు ఆడమని ప్రోత్సహించాడిక్కడ. పైగా అబద్ధం సరిగా చెప్పనందుకు దండిస్తాడు కూడా. ఒక్కసారి ఆలోచిస్తే ఇలాంటి సంఘటనలు ఎన్నిసార్లు మన ఇళ్లల్లో జరిగాయో గుర్తురాకుండా వుంటాయా? కాకపోతే సందర్భాలే వేరు కావచ్చు.

★★★

అమ్మా సుజాత ఆంటీ వస్తోందమ్మా...కుర్చీ తీసుకురానా!" అంటుంది పాప. అబ్బా నస. సోది. కూర్చుందంటే ఫెవికాల్ వేసి అతకబెట్టినట్టే కదలదు. ఇంక మనకు పనులేం వుండవనుకుంటుందో ఏమో! వద్దులే' అంటుంది.

తీరా సుజాత అనే ఆవిడ తలుపు కొట్టి వదినా వున్నావా?' అనగానే... ఇంత మొహం చేసుకొని "వదినా నువ్వా..రా. ఎన్ని రోజులైంది నిన్ను చూసి. రా కాసేపు కబుర్లు చెప్పుకుందాం" అంటుంది మనస్ఫూర్తిగా.

అప్పుడు పాప మొహం చూడాలి. క్షణం క్రితం సుజాత గురించి నస, జిడ్డు అన్న తల్లి నవ్వు మొహంతో మాట్లాడడం చూసి ఆశ్చర్యపోతుంది. అమ్మ అంతలోనే అలా ఎందుకు అబద్ధం చెప్పిందో తెలీక తికమకపడుతుంది. మరీ చిన్న పిల్లలైతే అప్పటికప్పుడే ఆ విషయాన్ని అడిగేసినా ఆశ్చర్యంలేదు.

★★★

ఒరే చిన్నూ...ముందే చెప్తున్నా నాన్నకు మనం సిన్మాకెళ్లామని చెప్పకు. ఆయన తీసుకెళ్లడు. మనల్ని వెళ్లనివ్వడు. ఎప్పుడూ నాలుగు గోడల మధ్య ఏం కూర్చుంటాం...." అంటూ ఉద్బోధ చేస్తూ ఇంటికి తీసుకొస్తుంది పిల్లవాణ్ణి. తీరా భర్త వచ్చాక...

"ఏవండీ...మధ్నాహ్నం బాగా బోర్ కొడితే రెండు వీధుల అవతల వున్న మా స్నేహితురాలి ఇంటికి వెళ్లానండీ. మంచి టైంపాస్ అనుకో దానితో. ఎంత సేపు మాట్లాడినా టైమే తెలియదు సుమా..." అంటుంది.

అబద్ధం చెప్పిన తల్లిని అనుమానాస్పదంగా చూస్తున్న కొడుకును చూచి కన్ను గీటుతుంది. మారు మాట్లాడవద్దని దాని అర్థం.

★★★

పిల్లవాడినో, పాపనో తీసుకొని కిళ్లీ షాపుకెళ్లిన తండ్రి ...హాయిగా సిగరెట్ మీద సిగరెట్ కాలుస్తాడు. పనిలో పనిగా పిల్లలకు కూడా చాక్లెట్ కొనిపెడతాడు. కాకపోతే తను సిగరెట్ తాగినట్టు మాత్రం తల్లికి చెప్పొద్దని, చెప్తే మరింకెప్పుడూ చాక్లెట్ కొనివ్వనని వార్నింగ్ ఇస్తాడు. అంతే తన చాక్లెట్‌కు ఎక్కడ ముప్పు వాటిల్లుతుందోనని పిల్లలు నోరు తెరవరు.

★★★

ఇలాంటివి చూచిన పిల్లల పసి మెదళ్లలో ఏం మొలకెత్తుతుంది? అమ్మానాన్నే అబద్ధం ఆడారు? ఇంక మనం ఆడితే ఎంత అనుకున్నా ఆశ్చర్యం లేదు. ఇంటి దగ్గర ఆటల్లో పడో, బద్ధకించో హోంవర్క్ చేయలేదనుకోండి. మర్నాడు స్కూల్లో టీచర్‌కు తలనొప్పి రావడంతో హోంవర్క్ చేయలేదని చెప్పేస్తారు సింపుల్‌గా. స్కూల్లో అనే కాదు. ఇంట్లో కూడా అబద్ధాలు ఈజీగా ఆడేస్తుంటారు. అయితే పెద్దలు, టీచర్లు దీనికి గల కారణాలు తెలుసుకోవడం అవసరం. అందుకు ఓపిగ్గా ప్రయత్నించాలి. అబద్ధం ఆడడం వల్ల కలిగే అనర్థాన్ని వారికి అర్థమయ్యేలా చేయాలి. అప్పుడే వారికి అబద్ధం ఆడడం ఎంత తప్పో తెలుస్తుంది. దానివల్ల పిల్లలు అబద్ధాలాడాల్సిన అవసరమే రాకపోవచ్చు. అందుకు 'తోడేలు-పిల్లవాడు' కథ చెప్తే మరింత ఉపయోగంగా వుంటుంది.

-కె. చరిత

చికెన్ మంచూరియా

కావలసిన పదార్థాలు

చికెన్ - 1 కిలో, గుడ్లు - 2, కార్న్‌ఫ్లోర్ (మొక్కజొన్న పిండి) - 50 గ్రా, ఉప్పు - తగినంత, మంచినూనె - 150 మి.లీ, అల్లం - 25 గ్రా, వెల్లుల్లి - 15 గ్రా, ఉల్లికాడలు - 25 గ్రా, సోయాసాస్ - 2 టేబుల్ స్పూన్లు, టామాటా సాస్ - 4 స్పూన్లు, ఎండు మిరపకాయలు - 4, అజనిమోటో - చిటికెడు

తయారు చేసే పద్ధతి

కోడి మాంసంలో ఎముకలు తీసివేసి చిన్నచిన్న ముక్కల్లా కత్తిరించాలి. మాంసానికి తగినంత ఉప్పు, సోయా సాస్‌ను బాగా పట్టించి పక్కన పెట్టుకోవాలి. 30 గ్రాముల కార్న్‌ఫ్లోర్‌లో కోడిగుడ్ల సొనను చేర్చి కాసిన్ని నీళ్లతో బజ్జీల పిండి మాదిరిగా కలుపుకోవాలి. మూకుడులో నూనె కాస్త ఎక్కువగా పోసి కాగనివ్వాలి. మాంసం ముక్కల్ని ఒక్కొక్కటి పిండి మిశ్రమంలో ముంచి కాగిన నూనెలో వేసి ఎర్రగా కాలేక తీసి పక్కన ఉంచుకోవాలి.

అల్లం, వెల్లుల్లి, ఉల్లికాడల్ని సన్నగా తరగాలి. ఎండు మిరపకాయలను కాసిని నీళ్లతో ముద్దలా నూరాలి. మూకుడులో తగుమాత్రం నూనె వేసి కాగాక అల్లం వెల్లుల్లిని దోరగా వేయించాలి.

ఆ తరువాత ఉల్లికాడల ముక్కల్ని ఎండు మిరపకాయల ముద్దను కూడా వేయాలి. ఈ మిశ్రమంలో సోయాసాస్, మిగిలిన కార్న్‌ఫ్లోర్, కాసింత ఉప్పు, అజనిమోటో, తగినన్ని నీళ్ల చేర్చి సన్నటి మంటమీద గ్రేవీ మాదిరిగా అయ్యేలా వుంచాలి. ఈ గ్రేవీలో వేయించిన మాంసం ముక్కల్ని వేసి కొద్దిసేపు వుంచాక స్టౌమీంచి దింపివేయాలి. వడ్డించడానికి ముందు చికెన్ మంచూరియాపై ఉల్లికాడల మొదటి భాగాన్ని సన్నటి ముక్కల్ని పేర్చితే బాగుంటుంది.

చికెన్ స్వీట్‌కార్న్ సూప్

కావలసినవి

స్వీట్‌కార్న్ -1 టిన్, కోడిమాంసం - 1/2 కిలో, అల్లం - చిన్నముక్క, ఉల్లికాడలు - రెండు కట్టలు, సోయాసాస్ - 1 టీ స్పూను, కోడిగుడ్లు - 2, కార్న్‌ఫ్లోర్ (మొక్కజొన్న పిండి) - 30 గ్రా, ఉప్పు - తగినంత, అజనిమోటో - చిటికెడు

తయారు చేసే పద్ధతి

శుభ్రం చేసిన కోడిమాంసాన్ని నీళ్లల్లో వేసి బాగా కడిగిన తరువాత దానితోపాటు అల్లం, ఉల్లికాడల సన్నటి ముక్కల్ని వేసి ఒకటిన్నర లీటర్ల నీళ్ళలో ఉడకబెట్టాలి.

దాదాపు 30 నిమిషాలు మాంసం ఉడికేవరకూ సన్నటి మంటమీద వుంచాలి. (ప్రెషర్ కుక్కర్ ఉపయోగించవద్దు.)

ఉడికిన మాంసాన్ని తయారైన సూప్‌లోంచి తీసి పడపోయాలి. చిన్నచిన్న ముక్కలుగా కత్తిరించాలి. కొద్దిగా నీళ్ల తీసుకొని ఆ నీళ్ళల్లో మొక్కజొన్న పిండి కరిగేలా కలుపుకోవాలి. తరువాత ఆ పిండిని మరుగుతున్న సూప్‌లో కలపాలి. సూప్ కాస్త చిక్కబడ్డ తరువాత దానిలో స్వీట్ కార్న్, కోడిమాంసం ముక్కల్ని, ఉప్పు, సోయాసాస్, అజనిమోటోలను కూడా వేసి బాగా మరగబెట్టాలి.

తయారైన చికెన్ కార్న్, సూప్‌ను స్టౌమీంచి దించడానికి ముందు రెండు గుడ్ల సొనను అందులో పోసి వెంటనే మొత్తం కలియతిప్పాలి. సన్నటి మంట మీద చిక్కగా తయారయ్యే వరకు తిప్పి వేడిగా వడ్డించండి.

హక్కా నూడుల్స్

కావలసిన పదార్థాలు

నూడుల్స్ - 450 గ్రా, క్యారట్ - 150 గ్రా, బీన్స్ - 100 గ్రా, బెంగుళూరు మిర్చి (కాప్సికం) - 50గ్రా, ఉల్లికాడలు 50 గ్రా, మంచినూనె - 75 మి.లీ, ఉప్పు - తగినంత, సోయాసాస్ - 1 టీ స్పూన్, కోడిగుడ్లు - 2, అజనిమోటో - చిటికెడు

తయారుచేసే పద్ధతి

వెడల్పాటి పాన్‌లో నీళ్ళుపోసి బాగా మరిగాక కొన్ని చుక్కల నూనె ఉప్పువేయాలి. ఆ తరువాత నూడుల్స్ వేసి అవి ఉడికిన తరువాత నీళ్లలోంచి తీసి చల్లార్చాలి. క్యారట్, బీన్స్ కూడా మిరపకాయల్ని సన్నగా పొడుగ్గా తరగాలి. తగుమాత్రం నీళ్ళు పోసి కూరముక్కల్ని ఉడకబెట్టి చల్లార్చాలి. మూకుడులో నూనెవేసి గుడ్లను కొట్టిపోసి చిన్న ముక్కలుగా వచ్చే వరకు వేయించాలి. దీనిలో నూడుల్స్, కూరముక్కల్ని వేసికొద్దిసేపు వేగనివ్వాలి. ఆ తరువాత ఉప్పు, అజనిమోటో, సోయాసాస్ వేసి స్టౌమీద కొన్ని క్షణాలుంచి దింపుకోవాలి.

వెజిటబుల్ స్ప్రింగ్‌రోల్స్

కావలిసిన పదార్థాలు

మైదాపిండి - 100గ్రా, కార్న్‌ఫ్లోర్ (మొక్కజొన్న పిండి) 100 గ్రా., కోడిగుడ్లు - 4, గుడ్లు తిననివారు బదులుగా బేకింగ్ సోడా వాడుకోవచ్చు.) ఉప్పు - తగినంత

రోల్స్ లోపల నింపే కూరకు కావలసినవి

బెంగుళూరు మిర్చి (కాప్సికం), క్యారెట్ - 50 గ్రా. మొలకలెత్తిన పచ్చి పెసలు - 50గ్రా, మంచినూనె - 50 మి.లీ, సోయాసాస్ - 1 టీస్పూన్, ఉప్పు - తగినంత, అజనిమోటో - చిటికెడు

తయారుచేసే పద్ధతి

మైదాపిండిలో కార్న్‌ఫ్లోర్ కోడిగుడ్ల సొన ఉప్పు వేసి నీళ్ళలో చపాతీల పిండిలా కలిపి పక్కకు పెట్టుకోవాలి. ఈ పిండిని అరగంట సేపు అలాగే ఉంచాలి. ఆ తర్వాత దోసె సైజులో పలుచగా వత్తుకొని దానిపైన కూరను పేర్చి చుట్టలా చుట్టాలి. చుట్ట అంచులను కోడిగుడ్ల సోనలో ముంచితే అంచులు విడిపోకుండా బాగా అతుక్కుంటాయి. ఈ రోల్స్‌ను ముక్కలుగా ఎర్రగా వేగిన రోల్స్‌ను అడ్డంగా ముక్కలుగా కట్‌చేసి వేడిగా తినిపిస్తే బాగుంటాయి.

కూర తయారుచేసే పద్ధతి

సన్నగా తరిగిన కూర ముక్కల్ని తగినన్ని నీళ్లలో ఉప్పువేసి మసులుతుండగా సన్నగా తరిగిన ముక్కల్ని వేయాలి. అవి బాగా ఉడికాక బాణలిలో కాసింత నూనెపోసి అల్లం వెల్లుల్లి ముక్కలు వేసిదానిలో ఉడకబెట్టిన కూరముక్కలు చేర్చాలి. కూర బాగా దగ్గరికి అయ్యాక సోయా సాస్, ఉప్పు, అజనిమోటో వేసి కూర కాస్త వేగనిచ్చి స్టౌమీంచి దించాలి. ★



హక్కా నూడుల్స్



చికెన్ మంచూరియా



చికెన్ స్వీట్‌కార్న్ సూప్



వెజిటబుల్ స్ప్రింగ్‌రోల్స్

కవిత్వమ్

మన కవి సమ్మేళనం

అందరు వెళ్ళిపోయాక
అసహన దశలో, మొక్కుబడిగా
కవి సమ్మేళనం ప్రారంభించారు
అధ్యక్షులు
కవుల్ని పరిచయం చేస్తున్నారు
కవులు
రాసుకొచ్చిన కొత్త కవిత్వం
తప్పదన్నట్టు
పట్టి పట్టి వినిపిస్తున్నారు

కార్యకర్తలు, అర్థంలేని ముఖాలతో
ఆఖరి కవికోసం ఎదురుచూస్తున్నారు
ఉదయం నుంచీ
పనులు చేసి అలసిపోయారు
ఉపన్యాసాలు వినీవిని
వడదెబ్బ తిన్నారు

అధ్యక్షుని



మలి పలుకులయ్యాయి
వినటానికి హాలులో ఎవరూ లేరు
కార్యదర్శి నీరసంగా
కృతజ్ఞతలు తెలిపారు
కుర్చీలకోసం వచ్చిన
టెంటువాళ్ళు చప్పట్లు కొట్టారు

మరునాడు పేపర్లో వార్త వచ్చింది
"కవిసమ్మేళనం అద్భుతంగా జరిగింది"
వార్తలో జనం ఫోటో లేదు
స్టేజీమీద, ముఖాలు వాడిన కవులు

పాపం 'పలానా' సంస్థవాళ్ళు
పరవశించిపోయి
ప్రచారం చేసుకొన్నారు.

-ఆశారాజు

కొన్ని క్షణాలు



ఎందుకో కొన్ని క్షణాలు
అనుభవాల్లోకి
జారిపోతుంటాయి.
మరికొన్ని
హడావిడిగా యాంత్రికాన్ని
నెత్తిన ఎత్తుకొని
ఉరుకుల పరుగులతో
ఉలికి పడుతుంటాయి.
దించలేని భారాలెన్నో
కాలం తెలియకుండానే
మోసుకు పోతుంటాం.
చెట్టుకు వేలాడే పక్షుల్లా
సిటీ బస్సుల్లో
కుదుపు కుదుపుకీ
నలిగి పోతుంటాం.
కాలం చుట్టిన కంచెలో
గిలగిల లాడిపోతుంటాం.
ఆఫీసు ఫైళ్ళ మధ్య
ఆప్యాయతలూ నలిగిపోతుంటాయి
గాజుల పంజరాల్లో
కాలం సమాధి అవుతుంది.
ఏ వసంతాన్నో
ఏ వెన్నెలనో
ఏ ఏ వెన్నెలనో
ఆరబోసుకుందామంటే
సాగిల పడిన క్షణాలు
సృజన లోకాన్ని
రెమ్మ రెమ్మగా రెలుస్తున్నాయి
ఇప్పుడు రెక్కలు విచ్చుకోవాలంటే
కాంతులీనే
కవిత స్పర్శ కావాలి
తడి హృదయపు స్పర్శ కావాలి.
కొన్ని క్షణాల్ని
పోగుచేసి
నూతన దృశ్యాల్ని
ఒకటి ఒకటిగా
ఆవిష్కరించాల్సి వుంది.

-గవిడి శ్రీనివాస్

వ్యతిరిక్తాలు

చలి చీమలు
చెకుముకి రాళ్ళవుతున్నాయ్
గడ్డిపోచలకు చైతన్యం

వానపాములు
మిన్నాగులౌతున్నాయ్
పీడనపై కాలకూట విషం

మౌనం
పొలికేక అవుతోంది
హుకుంపై కులిశం

సహనం
వ్యతిరిక్తం అవుతోంది
నిమ్నతపై సమరం



రెప్పలు
విప్పారుతున్నాయ్
కరుగుతున్న నైరాశ్యం

నేను
మనమౌతోంది
కొలిమౌతున్న జనం

- తాండ్ర రమణ

★

చిన్నకథ

ఒక్క క్షణం ఆలోచించండి...

ఆ దేవుడు తన సృష్టిలో ఆనందాన్ని, దుఃఖాన్నీ పంచుకొనే మనసు ...అన్నీ జీవులకే ఇచ్చాడు. కానీ మా మనసులో భావాల్ని పంచుకొనేందుకు నోరు ఇవ్వలేదు.

మాకు అన్నీ ఇచ్చిన నీవు మాట్లాడేందుకు నోరు ఎందుకివ్వలేదని ఎన్నోసార్లు అతడ్ని ప్రశ్నించాము. మనిషికి తప్ప మాట్లాడే శక్తి మారో జీవికి ఇవ్వలేదని తెల్సు. తప్పు చేశానని భావనో, లేక కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకొన్న నైజమో తెలీదు కానీ మా ప్రశ్నకెన్ని యుగాలైనా సమాధానమే లేదు.

ఓ రోజు

పక్షులు తమ కిల కిలా రాగాలతో సూర్యోదయానికి స్వాగతం పలుకుతున్న వేళ!

నిండు యవ్వనం నింపుకొన్న పూలు తమ తనువూ మనసూ తుమ్మెదల పురిష్యంగానికై తపించే కళ. ఆ కళలో తమ నీడన నేలపై పవళించి విశ్రాంతి తీసుకొంటున్న ఓ ప్రాణిని వింతగా చూడసాగిందా చెట్టు. పుట్టి ఇన్నేళ్ళైనా అలాంటి ప్రాణిని ఆ కీకారణ్యంలో చూడటం అది ప్రథమం కావటంతో కళ్ళు చిట్లించి మరీ చూడసాగింది.

నిద్రపోతున్న ఆ ప్రాణిని వింతగా భయంగా చూడసాగింది.

"అమ్మా! నాకు భయమేస్తోందే?' అంది తల్లి నుద్దేశించి ఓ పిల్ల చెట్టు.

'దేనికమ్మా ! భయం చెప్పూ'

'ఆ ప్రాణిని చూస్తే నీకు భయంగా లేదా?!!' అంది.

పక పక నవ్వింది తల్లి. ఆ నవ్వుకు కొమ్మలన్నీ వూగాయి.

'ఎందుకమ్మా నవ్వుతావూ?' అంది అమాయకంగా.

"ఆ అల్పప్రాణి మనల్నేం చూస్తుందమ్మా? క్రూర మృగాలకి మల్లే బలిష్టంగా వుందా? శరీర సౌష్టవం వుందా? నేను గట్టిగా గాలి వీస్తే కొట్టుకు పోదా ప్రాణీ?" చెప్పూ అంది.

దాని మాటలకు నిజం అన్నట్టు అన్ని చెట్లూ తలూపాయి. పిల్ల చెట్టు కిలా కిలా నవ్వింది తల్లి కూతలు విని.

'లేనిపోని అనుమానాలు పెట్టుకొని భయపడకు తల్లీ. గాలితో కల్సి హాయిగా ఆడుకొమ్మా ' అంది.

"అమ్మా"

"మళ్లీ ఏమైందమ్మా?"

"క్రూర జంతువులకాజీవి ఆహారం అయిపోతే"

"తప్పమ్మా... అలాంటి ఆలోచన్లు రాకూడదమ్మా"

"మరి దానికి ఆహారమూ"

"మనం లేము తల్లీ.. నీడనిద్దాం. ఆకలైతే ఆహారాన్ని ఇద్దాం. ప్రాణి బతికేందుకు ఇంతకన్నా ఏం కావాలి. చెప్పు తల్లీ!

నిజమే నీవు చెప్పింది నిజమే.. అవునూ.. కొమ్మలెందుకమ్మా అలా కదిలిస్తున్నావ్?"

"నిద్రబోతున్న ఆ ప్రాణిని చల్లగాలిలో జోల పాడుతున్నాను తల్లీ!"

"నేనూ పాడేదా?!!

"వద్దమ్మా... నీవసలే లేతకొమ్మలు.. విరిగి పోగలవు. తల్లి చర్మాల్ని గమనిస్తున్న ఆ పిల్ల చెట్టుకెంతో ఆనందంగా వుంది. మా అమ్మ మనస్సెంత మంచిదో అనుకొంది.

ఆ ప్రాణిని చూస్తూ అతని నిద్దర చెడగొట్టవద్దని చెట్టుపై వాలిన పక్షుల్ని పంపేసింది.



ఆ ప్రాణికి ఎండ తగలకుండా తన కొమ్మల్ని కిందికి వంచి సూర్యుడికి అడ్డంగా పెట్టింది.

అంతలో -

కిందపడుకొన్న ప్రాణి ఆవులిస్తూ కదిలింది. యింకా కొన్ని ప్రాణుల జతగా కలిసాయి.

ఆప్రాణుల వింత చేష్టల్ని విచిత్రంగా చూడసాగాయి అన్ని చెట్లు.

ఆ చెట్లు చేరి గుసగుసలాడాయి.

చెట్లన్నీ గుడ్లు మిటకరించుకొని చూడగాయి.

మొదట సారిగా తల్లి చెట్టుకి భయమేసింది.

"అబ్బా' అంటూ మూలిగింది.

"ఏమైయిందమ్మా" అంది భయంగా పిల్ల. తల్లి బాధ చూసి దాని కళ్ళల్లో నీళ్లుతిరిగాయి.

"ఊ త్వరగా కానియ్యండే" పారెస్ట్ వాళ్లు చూస్తే చాలా ప్రమాదం" అన్నాడు ఇందాక చెట్టుకింద పడుకొన్నవాడు.

"బేరం వొప్పుకొన్నట్టేగా"

"ఊ" కానియ్యండెహే పని త్వరగా" వాళ్ళ చేతుల్లో పనిముట్లు చకచక కదిలాయి. నరాలు తెగిపోతున్న బాధ. గుండె పిండేస్తున్న భావన తన చేవ తెగిపోతోంది. తట్టుకోలేక ఆక్రందనలు చేస్తోందాచెట్టు. బాధతో పెద్దగా అరుస్తోంది.

పిల్ల చెట్టు వెక్కి వెక్కి ఏడొస్తోంది తల్లి బాధచూసి. పక్క చెట్లు కన్నీరు కారుస్తున్నాయి ఆ చెట్ల బాధ చూసి.

కండల్ని చీల్చుకొంటూ పని ముట్టు తన పని తాను చేసుకుపోయింది.

గాలి స్తంభించి పోయిందా దృశ్యం చూడలేక. నీడనిచ్చిన తన చెట్టు కూలిపోతున్నందుకు పక్షులు గోలగోలగా అరుస్తున్నాయి.

క్షణాల్లో ఆ చెట్టు నేలకొరిగింది.

తల్లి మరణం చూసిన దాని పిల్ల గుండెలవిచేలా ఏడుస్తోంది.

"ఓరే! సుబ్బిగా మన మనుషులం తల్చుకుంటే ఈ చెట్టేందిరా! దీని అబ్బ అయినా క్షణాల్లో నేల కొరగాల్సిందే" అన్నారు. కూడూ, నీడనిచ్చిన తన తల్లిని చంపింది మానవుడా! యింత కర్కశత్వంగా తమ పట్ల ప్రవర్తించిన ఇతడు భవిష్యత్తులో తగిన ఫలితాన్ని అనుభవించకపోడు. అనుకొన్నాయి కసిగా ఆ చెట్లు.

-బెండపూడి రమేష్ బాబు

వియత్నాం వీరుడు ఎన్గుయెన్ వాన్ట్రాయ్

జరిగినకథ:

కుయేన్‌ను పోలీసు అధికారి చిత్రహింసా గృహంలోకి తీసుకెళతాడు. అక్కడి ఏర్పాట్లన్నీ ఆమె చూస్తుంది. మధ్యరాత్రి 2 గంటలకు వారిని మళ్లీ విచారణ గదిలోకి తీసుకెళతారు. జైల్లో ప్రతి కొట్టుకూ వారిని తిప్పుతారు. ట్రాయ్‌కోసం ఆమె కళ్లతోనే తెగ వెతుకుతుంది. ఎక్కడా కనిపించడు. ట్రాయ్ కిటికీలోంచి దూకి కాలు విరగ్గొట్టుకొని చోరే ఆసుపత్రిలో చేరినట్టు తెలుస్తుంది. దాంతో కుయేన్ ఏడుపు లంకించుకొంటుంది. పోలీసులే చితక్కొట్టి కిటికీలోంచి దూకాడని అబద్ధం చెప్తున్నారని ఏడుస్తుంది. ట్రాయ్ ఆసుపత్రిలో వున్నాడుకదా. తనను ఇంటికి తీసుకెళ్లమని అడిగినా అధికారులు కుదరదంటారు. అప్పుడే తెలుస్తుంది తనను వారు అరెస్టు చేసిన విషయం. మూడు రోజుల తర్వాత ఆమెను ట్రాయ్‌ను చూడ్డానికి తీసుకెళ్లారు. దెబ్బలతో కమిలిపోయిన ఎద, శరీరాన్ని చూచి ఆమె చలించిపోతుంది. తన మూలంగా అరెస్టు చేసినవారందరినీ విడిచిపెట్టారా అనడుగుతాడు ట్రాయ్. వీరిలా మాట్లాడుకుంటుండగానే పోలీసు సూపరింటెండెంటు అడ్డు వస్తాడు. మళ్లీ విచారణ మొదలెడతాడు. తిరిగి చిత్రహింసలు పెట్టడానికి పూనుకుంటాడు.

కథనం: ఫాన్-థి-కుయేన్

అనువాదం: పాటూరి రామయ్య

సూపరింటెండెంటు నెమ్మదిగా ఇలా అన్నాడు.

'నీవు నవయువకుడవు. అందాల చుక్కలాంటి నీ భార్యను గురించి ఆలోచించు. ఆమె మీద అంతమాత్రం కనికరం లేదా? కొన్ని రోజుల క్రితమే కదా ఆమెను పెండ్లాడావు. జీవితాంతం ఆమెను నాశనం చెయ్యొద్దు.'

'నన్ను అరెస్టు చేసినప్పటి నుంచీ ఈ మధ్యనే ఐన నా పెళ్లి గురించి తియ్యగా సంగీతం పాడి వినిపిస్తున్నట్లు సుభాషితాలు చెప్తూనే వున్నావు. పెళ్లినాటి మా ఫోటోను నా కళ్ళముందు పెట్టావు. సుఖం, ప్రేమ, విరహవేదనల గురించి చాలా దీర్ఘంగా ఉపన్యసించావు. నీ నమ్మకమల్లా ఒక్కటే. పితృభూమికి బదులు నా భార్య ఊహా చిత్రాన్ని నా మనస్సులో స్మరించుకునేట్టు చేయడానికే నీ ఉబలాటమంతా. ఒక్క విషయం! యాంకీలు ఇక్కడ వున్నంత కాలం ఏ ఒక్కడూ సుఖంగా, హాయిగా జీవించలేడు."

అతని వ్యూహాన్ని అలా ఛేదించాడు. ట్రాయ్, తన అభిప్రాయం ఖణీమని చెప్పాడు.

పోలీసు సూపరింటెండెంటు ఏమీ పట్టించుకోనట్టు నటించాడు. ఇలా అన్నాడు.

"నిన్న నీకొక సహాయం చేద్దామనుకొన్నాను. వ్యవధిలేక చేయలేకపోయాను. ఒక టేప్ రికార్డు తెచ్చాను. ఒక విద్యార్థి ఉత్తర వియత్నాం 17వ అక్షాంశం దాటి తప్పించుకొని ఇక్కడికి వచ్చాడు. అతడు చెప్పిన కథనే ఈ రికార్డు చెబుతోంది. నీవు ఎప్పుడూ కనీ వినీ గూడా వుండవు. కమ్యూనిస్టు ఇనపతెర దాటి వచ్చిన ఆ విద్యార్థి ఉత్తర వియత్నాంలో తన అనుభవాన్ని ఎరుకపరిచాడు.

ఈ కథ నువ్వింటే ప్రభుత్వ దయార్ద్రత, ఆతృతనూ నువ్వు అర్థం చేసుకోకుండానే ఏక్ దమ్మున ఆ రికార్డును కాల్చి బూడిద చేసే వాడివి. నీ మీద ప్రయోగించడానికి ఏ విధమైన మానవతా విధానమూ కనపడటంలేదు."

"ఆ రికార్డును పగులగొట్టటమే కాదు. ఆ లంజాకొడుకు ఇక్కడే వున్నట్లయితే వాడి పుర్రె బద్దలు కొట్టి వుండేవాణ్ణి. ఉత్తర వియత్నాంను తిట్టిపొయ్యడమే కాదు. అధ్యక్షుడు హోచిమిన్‌ను కూడా నిందించి వుంటాడు. అధ్యక్షుడు 'హో'చిమిన్ ను కూడా దూషించడానికి ఎంత పొగరు వాడికి!'

కంచు మోగినట్లు ఖణీఖణీ మని అన్నాడు. ఆ నాలుగు మాటలు. ప్రతి మాటా ఒత్తి ఒత్తి పలికాడు.

పడకమీద పడుకొంటూ శ్వాస బాగా లోనికి పీల్చాడు. ఆయన ముఖంలోంచి కోపం, ద్వేషం రగులుకొంటున్నాయి. ఇంకా మాట్లాడాలనే వున్నట్టు కనబడ్డాడు.

పోలీసు సూపరింటెండెంటు చప్పు బడ్డాడు. అతడు ఇలా అన్నాడు

'నేను మళ్లీ ఇంకోరోజు వస్తాను.'

నాతో ఇలా అన్నాడు

'నీవు కూడా వెళ్ళు. చాలా టైం అయింది.'

నా భర్తకోసం ఒక ఆరంజిపండు ఆశతో ఒలిచాను. నాలుగు తొనలు తిన్నాడు. మిగతాది ఆయన చేతిలో వుంది. ఆయన మీదకు వాలిపోయాను. చెవిలో చిన్నగా ఇలా చెప్పాడు.

'నువ్వు ఎక్కడకు వెళ్ళినా నీ వెంట నేనూ వస్తాను. ప్రతిసారీ ఒక చోట నుంచి మరో చోటకు నిన్ను మారుస్తున్నారు కదూ!"

★★★

నన్ను మరో జైలుకు మార్చారు. ఆ జైలు సాధారణ పోలీసు శాఖకు చెందినది. నన్ను ఒక చిన్న కొట్లో కుక్కారు. నాతోబాటు పదిమంది

స్త్రీలు కూడా ఉన్నారు. వారిలో ఇద్దరు నా వయస్సు వాళ్ళు. అమెరికా వ్యతిరేక నినాదాలు గల అట్టలు పట్టుకు తిరిగిందని 'ఎ' అనే విద్యార్థిని అరెస్టు చేశారు. 'వై' ఒక వ్యాపార సంస్థలో పనిచేసింది. జాతీయ విమోచనా సంఘటన జండాలు, డాక్యుమెంట్లు తయారు చేస్తున్నందుకు ఆమెను నిర్బంధించి చిత్రహింసలు పెట్టారు.

ఒక ఉదయాన విచారణ గదినుంచి తిరిగి వచ్చేటప్పుడు ఆమె నడవలేక నడుస్తోంది. కాళ్ళు తడబడుతూ గోడకు కొట్టుకుంటున్నాయి. ఆమె కొనవేళ్ళలో సూదులు గుచ్చారు. నెత్తురు బొట్టుబొట్లుగా కారుతోంది. కొట్లోకి వచ్చింది, ఆమె మిత్రబృందంలోని ఒకామె భుజంపైన ముఖం ఆనించి పెద్దగా ఏడ్చింది. బాధ తగ్గేందుకు ఏమీ చేయబోయినా నిరాకరించింది.

వెక్కి వెక్కి ఏడవడం వల్ల రాపాడిన గొంతుకతో ఇలా అన్నది.

'నన్ను ఏడ్వనివ్వండి. నాస్నేహితుల మధ్యనే ఏడుస్తాను. ఆ కసాయి వాళ్ళముందు నేను ఏడ్వనే ఏడ్వను. వాళ్ళకు తిరస్కారం వ్యక్తం చేయాలి.'

నేనిక్కడికి వచ్చి రెండు రోజులయింది. అయినా ఎవ్వరితోనూ కలుపుగోలుగా ఉండలేకపోయాను. ఈ కొట్లో తోటివాళ్ళంతా నన్ను తీవ్రంగానూ, అనుమానంతోనూ చూసేవాళ్ళు.

ఆ సాయంకాలం భోజనాలు అయింతర్వాత ఒకపాట మొదలైంది. ఒకామె ఒక చరణం పాడింది. మిగతా వాళ్ళు చరణాన్ని అందుకొని కోరస్ పాడే వాళ్ళు. 'వై' కూడా పాడేది. ఆమె ముఖం, శరీరం నానా హూనం చేయబడ్డం వల్ల ఆమె నోట బాధతో గూడిన మూల్గులు వస్తున్నాయి. ఇనపకమ్ముల కానుకొని కూర్చుంది. లోపలికి చూస్తూ ముఖం మళ్ళించింది. పాట పాడింది. దెబ్బల తాకిడికి చేతులు నల్లబడిపోయాయి. ఆమె దుస్థితి చూసి నేను ఏడ్చాను. కొంతసేపయ్యాక ఎర్రబడ్డ నా కళ్ళను చూసి ఆమె ఇలా అన్నది.

'బృంద గానం చాలా తమాషాగా వుంటుంది. నువ్వెందుకు కృంగికునారిల్లిపోతావు? ఏడ్వడం ఆపి వచ్చి మాతో కలిసి పాడు'

వార్డర్లు ఎప్పుడెప్పుడు వస్తారా అని చూస్తూ వుండాలి. వాళ్ళు కనపడ్డారా పాట అమాంతం ఆపివేయాలి. కబుర్లు చెప్పుకుంటున్నట్లు నటించాలి. ఆ పాట చాలా పెద్దది. ఒక ఉత్తరాది గాయకుడు రాసిన ఆ పాట పేరు "ది సాంగ్ ఆఫ్ మోప్".

ఇక నాకు ఏడ్వాలని అంతగా అనిపించలేదు. "అంతా మన మేలు కొరకే" అన్న ఆశాజనకమైన వాతావరణం బాగా వ్యాపించింది. ఆ పాటను అప్పుడప్పుడు మననం చేసుకొంటున్నట్లు 'వై' పాడుకొంటుండేది. దాంతో నేను కలవరపడేదాన్ని. ఆమెకు జీవితం మీద గట్టి విశ్వాసం. ఆమె అంటే నాకు ఎంతో నమ్మకం కలిగింది. ఆమె కొన్ని ప్రశ్నలడిగింది. ప్రతి ప్రశ్నకూ జవాబు చెప్పాను.

మరుసటిరోజు ఉదయం కబుర్లు చెప్పుకోవడం మళ్ళీ ప్రారంభించాం. నాకేమేమి ఎలా జరిగిందీ ఆమెతో చెప్పాను. మాటల సందర్భంలో ఎప్పుడైతే నా భర్త పేరు ప్రస్తావనకు తెచ్చానో ఆమె ఆశ్చర్య చకితురాలైంది. వెంటనే ఇలా అన్నది.

'యన్ గుయెన్ వాన్‌ట్రాయ్ అలా మెక్‌నమారాను మట్టు బెట్టడంలో వెంట్రుకవాసిలో గురి తప్పింది. ఆయన భార్యవా?"

"అవును"

"తనకు తానే కిటికీలోంచి కిందికి దూకడం వలన కాలు విరిగిపోయిందట. నిజమేనా?"

"అవును. ఆయన్ను ఆసుపత్రిలో చూశాను".

"ఓరి దేవుడా!" పెద్దగా నిట్టూర్చింది. గాఢ సానుభూతి చూపింది. దెబ్బలతో పొంగిపోయిన ఆమె చేతులతో నా భుజాలు తడిమి లాలించింది. ఆమె ఇలా చెప్పింది.

"పశ్చిమ మండలాన్ని తనిఖీ చేస్తున్నప్పుడు మెక్‌నమారా వెంట్రుకవాసిలో తప్పించుకున్నాడు. అతని రక్షణ కోసం వినియోగించబడ్డ విమానం కూల్చివేయబడింది. మెక్ నమారాను హతం చేయడంలో విఫలమైనప్పటికీ యాంకీలు మాత్రం ఖంగుతిన్నారు. కాంగ్లీ బ్రిడ్జికి దరిదాపులోనే పోలీసులు బాగా పరిశీలించి ఒక మందు పాతర కనుగొన్నారని, ప్రేలుడు సామాగ్రి కోసం ఇంకా గాలిస్తున్నారని ఆ ప్రాంతం నుంచి ఇటీవలనే అరెస్టు చేసి ధైర్యం చూపలేక పోతున్నారని కూడా అతడు చెప్పాడు.

టానోన్నట్ విమానాశ్రయం నుంచి ఒక హెలికాప్టర్‌లో రిపబ్లికన్ ఆసుపత్రి మైదానంలో దిగాడు మెక్‌నమారా. అక్కడ నుంచే అడ్డదోవన పడి అమెరికా రాయబార కార్యాలయం చేరుకున్నాడతడు. ట్రాయ్ సాహస చర్యల వలన మెక్‌నమారా పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక చందమైంది."

"ట్రాయ్ భార్య నాలుగో నెంబరు కొట్లో వుంది". ఈ మాట అప్పటికప్పుడే అన్ని కొట్లకు వ్యాపించింది. మాకెదురు కొట్లోంచి ఈ విధంగా వినబడ్డాయి.

"శ్రీమతి ట్రాయ్ అక్కడ వుంది. అదిగో ఆమె నీలిరంగు జాకెట్టు వేసుకొని వున్నదే ఆమె!"

నేనిలా అన్నాను.

"అవును నేనే".

"కులాసాగా ఉన్నావు కదూ! మరీ వాళ్ళు నిన్ను కొట్టారా లేదా?" అని పెద్ద వయసుగల ఒకామె గొంతు వినబడింది. నేనిలా చెప్పాను.

"లేదు. వాళ్ళు నన్ను కొట్టలేదు. బెదిరిస్తూ ప్రశ్నల వర్షం కురిపించారు."

"జైల్లో ట్రాయ్‌ని గురించి అనేక విషయాలు విన్నాం. ఆయన్నెరిగి వున్న వాళ్ళందర్నీ తీసుకొచ్చి జైల్లో కుక్కారు. తన పవిత్రాశయంపై అతనికున్న దృఢ విశ్వాసం, సాహసం పోలీసులు సైతం పొగడుతున్నారు. వేలకు వేల మంది కాపలా వున్నప్పటికీ మందు పాతర నాటాడు. సరిగ్గా ఆ వైపు నుంచే బందిపోటు దొంగల నాయకుడు కొద్దిలో తప్పించుకుపోయాడు. నీ వయస్సెంత అమ్మాయి?"

"ఇరవై"

"నీ అవసరాలకేమైనా కావాలా?" చెప్పటానికి సందేహించకు.

నా సహచర బృందంలోంచి ఒకామె ఇలా చెప్పింది.

"ఈమె ఉత్తచేతులతో ఇక్కడికి వచ్చింది. ఏమీ తెచ్చుకోవడానికి జైలు అధికారులు అనుమతించలేదు."

భోజనం తెచ్చుకుంటానికి మధ్యాహ్నం తలుపులు తెరిచారు. వాళ్ళ దగ్గర నుంచి దుస్తులు, బ్లాంకెట్లు, దోమతెర, టూత్‌బ్రష్, పండ్లు వగైరా తెచ్చుకొనేందుకు అవకాశం కలిగింది. చాలా మంది తోటి ఖైదీలు భోజనస్థలానికి తీసుకెళ్ళి వాళ్ళ భోజనంలో కొంత భాగం నాకు పెట్టేవాళ్ళు. నేను బంధువులను చాలా కాలం నుంచీ చూడలేకపోయాను. అందువలన వీరు చూపించిన ఆదరణ, సానుభూతిని చూస్తోంటే మా బంధువుల దగ్గర వున్నట్లనిపించింది. "ఎక్స్" సోదరి నా పక్కనే కూర్చుంది. ఆమె నా చెవిలో గుసగుస ఇలా చెప్పింది.

"నీకేమవసరమైనా లేక ఏ విధంగా బాధ కలిగినా మాతో చెప్పు. తప్పక సహాయపడ్తాం. నీవు ఆరోగ్యంగా ఉత్సాహంగా వున్నట్లయితే ట్రాయ్ మనస్సు ప్రశాంతంగా వుంటుంది. అదే మా కోరిక".

ఈ మధ్యనే ట్రాయ్‌ని చూశానని ఆమె చెప్పింది. కుతూహలంతో నేనిలా అడిగాను.

"ఆయన్ని ఎక్కడ చూశావు? ఎలా వున్నాడు?"

అన్నం నమిలి మింగుతూ నెమ్మదిగా ఇలా చెప్పిందామె.

"ట్రాయ్ కిటికీలోంచి కిందికి దూకాడు. కాలు విరిగింది. పోలీసులు బాగా చితగ్గొట్టి తర్వాత సాయంత్రం పూట "ఛోరే" ఆసుపత్రిలో ఖైదీల వార్డుకు తీసుకొచ్చారు. స్త్రీ ఖైదీల మంతా అక్కడే వున్నాం. ముఖం వరకు బ్లాంకెట్టు కప్పెట్టబడ్డ ఒక మనిషిని మేము చూశాం. అతడు నవయువకుడు. ఇరవైయేళ్ళ ప్రాయం కంటే ఎక్కువ ఉండదు. అతడిని తీసుకొచ్చిన ఎస్కార్టు దళంలోంచి ఒక ముక్క విన్నాం. "ఇతడు మెక్‌నమారాను చంపడానికి ప్రయత్నించాడు". అతణ్ణి చూసేందుకు మేము వెళ్ళాం. పోలీసులు మమ్మల్ని తరిమికొట్టారు.

(మిగతాభాగం వచ్చేవారం)

చూద్దామా


పుట్టిలో జలవిహారం

చుట్టేద్దాం... మూడు రాష్ట్రాల సరిహద్దులు

- కె. అరుణ

దసరా సెలవులు! అంటే ఫ్యామిలీ ట్రిప్! ఆలోచన రాగానే ఎక్కడికెళ్లాలి, ఎప్పుడెళ్లాలి, ఎన్ని రోజులెళ్లాలి... అనే ప్రశ్నలే అందరిలోనూ! పోయినసారి కర్నాటకలోని కూర్గ్ పరిసరాలు, శృంగేరి, జోగ్ ఫాల్స్, బేలూరు, హాలిబీడు తిరగ్గా... అటుపక్కకు బందిపూర్ అడవులు మిగిలాయి. వాటి పక్కగా తమిళనాడు ముదుమలై అడవులు వుండనే వున్నాయి. వాటికి సమీపంలో కేరళలోని కుమర్‌కోమ్, తేక్కడి, మున్నార్ చూడగా మిగిలిన వయనాడ్ జిల్లా వుంది. కోయంబత్తూరును వారధిగా చేసుకుంటే దానిపక్కనే వున్న కర్మడాయి అడవులను కవర్ చేయొచ్చు. మధ్యేమార్గంగా టాయ్‌ట్రైన్‌లో మమ్మల్ని తిప్పాలన్న ప్రతాపన్నయ్య ఆలోచన సాయంతో ఊటీని చుట్టేయొచ్చు. యేతావాతా చెప్పొచ్చేదేమిటంటే మేం తిరగబోయేదంతా నీలగిరి బయోస్పియర్‌లోని ఒక భాగం!

మీకిప్పటికే అర్థమై వుంటుంది. ఈ ట్రిప్‌లో ప్రకృతి తప్ప మరో ఆలోచన లేదని! అవును! కాలుష్యభరిత కాంక్రీట్ జంగిల్‌లో ఇగిరిపోయిన జీవితేచ్ఛ తిరిగి ఉద్భవించాలన్నా... గుండె గూటిలో తిరిగి మంచుపుష్పాలు విరియాలన్నా ప్రకృతిని మించిన 'శక్తి' మరోటి లేదు. ఇదికాక బిజీ బిజీ రొటీన్ లైఫ్‌నుండి అందరం తప్పుకోవాలి. కుటుంబమంతా పదిరోజులు కలిసి హాయిగా గడపాలన్న తిరుగులేని బలమైన ఆలోచన... వెరసి మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో మా జాలీ టూర్!

ఇలా అనుకున్నాక అందుకుతగ్గ ఏర్పాట్లు మొదలైపోయాయి. ప్రథమ కర్తవ్యంగా ట్రైన్ టికెట్ల బుకింగ్ అయిపోయింది. కోయంబత్తూరులో దిగిన దగ్గర్నుంచీ తిరిగి రైలెక్కేదాకా వెహికల్ ఏర్పాటైపోయింది. ఇక అనుకున్న ప్రాంతాల్లో చూడదగ్గవి ఏంటీ, ఎలా కవర్ చేయొచ్చు, ఎక్కడ వుండాలి... ఇలాంటి ప్లానింగ్ అంతా ఈశ్వర్ భుజస్కందాలమీదే! చిన్న చిన్న సూచనలు మాత్రమే మావి! ఎక్కడికక్కడ హోటల్ బుకింగ్స్ పూర్తయ్యాయి. లిస్ట్ రాసుకుని... పేపర్ ప్లేట్లు, చాకు, ఉప్పుతో సహా అవసరమైనవన్నీ ప్యాక్ చేసేసుకున్నాం. మీ పనులన్నీ టెన్షన్‌లేకుండా పూర్తి చేసుకోండన్న అత్తయ్య తినుబండారాల తయారీని తన నెత్తికెత్తుకున్నారు. పిల్లలు వారికి కావలసిన స్టోరీ బుక్స్, చాకొలెట్స్ తమ ట్రావెల్ బ్యాగ్స్‌లో సర్దుకుంటే... మీరెక్కడికి తీసుకెళ్లినా చాలు, మీతో వుండటమే మాకు ముఖ్యం అనుకున్న మామయ్య నిశ్చింతగా వున్నారు. శ్రీనుబావవాళ్లు అనుకోకుండా డ్రాప్ అవడంతో వారి టికెట్లు కేన్సిల్ చేశాం. ముంబయినుంచి వచ్చిన హర్షతో కలిపి మేం మొత్తం తొమ్మిదిమందిమయ్యాం. మొత్తానికి నెలరోజుల ముందునుంచి చేసుకున్న ఏర్పాట్లు ఓ కొలిక్కొచ్చాయి. వారం ముందునుంచే బ్యాగేజ్ సర్దుకుని ఎనిమిదో తారీఖు ఎప్పుడెప్పుడు వస్తుందాని ఎదురుచూపులు సారించాం. ఎట్టకేలకు వెళ్లే రోజు విచ్చేసింది. మా అందరికీ నవ వసంతం వచ్చేసింది.

సాయంత్రం ఆరింటికల్లా అందరం స్టేషన్‌కు చేరాం. అనుకున్న సమయానికే రైలొచ్చింది. ఎక్కి సామాను సర్దుకుని సెటిలయ్యాం. తరువాత వెజిటబుల్ బిర్యానీ, కర్డ్ రైస్ ఆరగించి నిద్రలోకి జారుకున్నాం. విజయవాడలో అత్తయ్య, మామయ్య రైలెక్కారు. పొద్దున్న మద్రాసులో మరో రైలెక్కి తెచ్చుకున్న పులిహోర తిన్నాం. రాత్రి తొమ్మిదికి కోయంబత్తూరుకు చేరాం. వెంటనే హోటల్ చేరి స్నానాలు కానిచ్చి భోజనానికి వెళ్లేసరికి హోటళ్లన్నీ మూసేశారు. మా దగ్గరున్న పులిహోర, బ్రెడ్, జామ్ తిని పడుకున్నాం.

పొద్దున్నే 15 సీట్ల వెహికల్‌తో డ్రైవర్ రాజు రెడీ! అతనికి తమిళం, మళయాళం సూపర్‌గా వచ్చు. ఇంగ్లీషు 'యస్, నో, ఆల్‌రైట్' వరకూ వచ్చు. ముక్కలు ముక్కలుగా తమిళం, ఇంగ్లీషు భాషల సాయం తీసుకుని ముప్పుతిప్పలు పడి టూర్ ప్లానింగ్ మొత్తానికి విశదీకరించగల్గాం. ప్రస్తుతానికి కోయంబత్తూరు సమీపానున్న కర్మడాయి అడవులకు తీసుకెళ్లమన్నాం. దారిలో మిరియాల పొంగల్ లాగించేశాం. దుమ్ముతో నిండిన కోయంబత్తూరు దాటి కర్మడాయిలోకి అడుగుపెట్టాం.

అడవితల్లి ఒక్కసారిగా బిడ్డను ఆప్యాయంగా హత్తుకున్న ఉద్విగ్నత. అది మాటలకు అందనిది! భాషకు చిక్కనిది. అదో అనిర్వచనీయ అనుభూతి! ఆ కొండలు, అడవులు, వెనవేల సంఖ్యలో వృక్షాలు... దారంతా విరబూసిన అడవిపూలు వ్యాపింపచేసే పరిమళాలు... మంద్రంగా స్పృశించే చల్లని పవనాలు... రంగురంగుల సీతాకోకచిలుకల స్వాగత నృత్యాలు... పేరు తెలియని పక్షుల బృందగానాలు... అన్నీ ఏకమొత్తంగా

అందాల అడవుల్లో ట్రెక్కింగ్



అందరం కలిసి...ఆనందంగా...

పిల్లూరు డ్యామ్ సోయగాలు

ఆహ్వానిస్తోంటే మూగబోవడం మా వంతైంది. ప్రకృతికాంత నడుముచుట్టూ పెనవేసుకున్న వాల్జెడలా సాగుతున్న సన్నటి మార్గంలో వెళ్తూ మంత్రముగ్ధులవడమే మేము చేసిన పని! ఇది నిజమేనా! ఇలాంటి ప్రపంచం కూడా వుందా? దుమ్మూ ధూళికి దూరంగా మనదైన ఈ భూలోకంలో ఇంకా చోటు మిగిలే వుందా అనే సంభ్రమం! ఇంతకు ముందు ఇక్కడికి రాలేకపోయామనే పశ్చాత్తాపం... ఇప్పటికైనా వచ్చామనే తన్మయత్వం... ఈ అనుభూతులన్నీ కర్మడాయిలోని పిల్లూరు డ్యామ్ చేరుకునేసరికి శిఖరానికంటాయి.

కర్మడాయి అడవుల ప్రోగ్రామ్ ముందే బుక్ చేసుకున్నాం. ఈ బుకింగ్ కేవలం వారం రోజుల ముందే చేసుకోవాలి. ప్రోగ్రామ్ రోజంతా. ఒక్కొక్కరికీ మూడొందలు. అదీ శనివారం, ఆదివారం మాత్రమే! అక్కడంతా ఆదివాసీలే వుంటారు. ఏర్పాట్లన్నీ వారివే. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ చొరవతో ఆదివాసీలకు ఏర్పడ్డ జీవనాధారం అది! మేం చేరుకునే వేళకు అక్కడెవ్వరూ లేరు. ఉయ్యాలలైతే కనిపించాయి. వెంటనే వాటినెక్కి ఊగులాడటం ప్రారంభించాం. మెల్లగా ఆదివాసీలొచ్చి కుర్చీలేశారు. కూర్చోగానే 'చుక్క కాఫీ' అంటూ శొంఠి, బెల్లం కలిపిన పాలు వేయని డికాక్షన్ కాఫీ ఇచ్చారు. తాగాక 'పుట్టి'లో బోటింగ్ వెళ్దామన్నారు. రెండు పుట్టిల్లో బయల్దేరాం. అది భవానీ నది. కొండల్లో పుట్టి ప్రవహిస్తున్న దానికి పిల్లూరు డ్యామ్ కట్టారు. దాంతో కొండల మధ్య మెలికలు తిరుగుతూ అదో పెద్ద జలాశయంలా మారింది. వీసమెత్తయినా చెత్తలేని, ముఖ్యంగా ప్లాస్టిక్ కనిపించని, స్వచ్ఛమైన నీరు నిండిన ఆ విహారం జలవిహారం మాత్రమే కాదు, వనవిహారం కూడా! వివరించలేని అలౌకిక భావనలో అన్నీ మరిచిపోయి లీనమైపోవడం తప్ప మరేమీ గుర్తుకురాలేదు. కనీసం మాటలు కూడా లేవు. ఈ చల్లని గాలి, ఈ ప్రశాంత పయనం, ఈ అడవిపూల గుభాళింపు ఈ జన్మకిది చాలు అన్నంత నిశ్చింత. ఎన్ని కోట్లిచ్చినా ఈ అనుభవం సొంతం కాదనే నిండైన సంతృప్తి. 'గుండెలనిండా ఈ గాలి పీల్చుకోండి. మళ్లీ కావాలన్నా మనకు దొరకదు' అంటున్న ఈశ్వర్‌ను మేమంతా ఫాలో అయిపోయాం.

మధ్యలో పుట్టి ప్రయాణానికి బ్రేక్. వెంట తెచ్చుకున్న స్నాక్స్ తింటూ ఆదివాసీలకూ ఇచ్చాం. తిరిగి పుట్టిలో ఊహల ఊయలలూగాం. అలా మూడు గంటలు 'ఆకులో ఆకునై... కొమ్మలో కొమ్మనై' మైమరచిపోయాక ఎక్కిన చోటికి చేరాం. ఒక పావుగంట రిలాక్స్యేసరికి వాతావరణం మారిపోయింది. పదమూడు మంది ఆదివాసీ మహిళలు తర్ఫీదైన సైన్యంలా చకచకా ఏర్పాట్లు చేసేస్తున్నారు. స్వయంగా వండిన వంటకాలను టేబుల్స్‌పై వరుసగా సర్దేశారు. మేమంతా ప్లేట్లు పట్టుకుంటే వరుసగా వడ్డన ప్రారంభించారు. పరమాన్నం, సలాడ్, రోటీ, కర్రీ, వెజిటబుల్ బిర్యానీ, పెరుగుచట్నీ వడ్డించారు. అది తిన్నాక రాగి ముద్ద, చికెన్ కర్రీ... తరువాత పెరుగన్నం కడుపారా తిని చేయి కడుక్కుంటుండగా అరటిపండు... మృష్టాన్నభోజనం అంటే ఇదేనా?! అదీ అడవిబిడ్డల చేతులమీదుగా..! అందుకేనా దీనికింత కమ్మదనం! భుక్తాయాసం తీరాక మరికొందరు ఆదివాసీలు వచ్చి పదండి పదండి ట్రెక్కింగ్‌కెళ్దాం అన్నారు. అక్కడ యేరు వంపులు తిరుగుతూ... రాళ్ల మధ్యగా ఒరుసుకుంటూ వేగంగా ప్రవహిస్తోంది. ఆ నది ఒడ్డునే కొండ రాళ్ల మధ్య మా ట్రెక్కింగ్. దారంతా ఎగుడు దిగుళ్లు, రాళ్ల రప్పలూ, పెద్ద పెద్ద వేళ్లు... అయినా ఎక్కడా అలసట తెలీలేదు. పక్కన పరవళ్లు తొక్కుతున్న సెలయేటి సౌందర్యం, కుప్పపోసిన అటవీసౌందర్యం... అవి చెప్పే ఊసులు... పిల్లగాలుల గుసగుసలు ఆస్వాదించడమే సరిపోతే ఇక అలసటకు తావెక్కడ?! గంట గడిచాక చివరి మజిలీ చేరాం. అక్కడ ఏమంత పెద్ద లోతు లేదు. తీసుకువచ్చినవాళ్లు ఇక మీ ఇష్టం వచ్చినంతసేపు ఆడుకోమన్నారు. ఇక అందరికీ పట్టరానంత సంతోషం. అప్పటిదాకా నీళ్ల వద్దకు వెళ్లొద్దని మందలించిన అత్తయ్య, మామయ్య మరి కాదనలేదు.

అలా రెండుగంటలు నీటిలో మునిగీ తేలీ లోకాన్ని మరిచిపోయాం. వజ్రంలాంటి ఆ పరవళ్ల స్వచ్ఛతకూ, నీటి ఒరవడికీ సర్వం మరిచీ స్వాంతన చెందాం. ఇక లేవండి, చీకటిపడుతోంది... మెట్టుపాళయం చేరాలి అన్నాక మరి లేవలేక... ఆ ప్రాంతాన్ని విడువలేక ఒడ్డుకొచ్చాం. ఈ స్వాంతన, ఈ చల్లని స్పర్శ మళ్లీ దొరికేనా... వెళ్లక తప్పదా... ఇక్కడే వుండిపోరాదా... ఇలాగే ప్రశాంతంగా కాలం వెళ్లబుచ్చలేమా... ఇన్ని ఆశల మధ్య ఊగిసలాటే అందరిలోనూ!

అన్నీ వదిలేసి ప్రకృతిలో కలిసిపోదామన్న వెర్రి ఆవేశం... సంపాదన, స్వార్థం, మరొకరిని అధిగమించాలనే ఆరాటం, అందుకోసం నిరంతరం పోరాటం... ఇవేమీ గుర్తురాని మైకం ఇక్కడే సాధ్యం! మాటల్లో చెప్పలేని సంతృప్తి! కర్మడాయి అడవుల అనుభవం మనసు పొరల్లో అలా ముద్రించుకుపోయింది. ఇక్కడ దొరికిన ఆత్మసంతృప్తి బతికినన్నాళ్లూ గుర్తుంటుంది. ఎందుకంటే, అక్కడ ఆకు, పువ్వు, పిట్ట, గుట్ట అన్నీ నిశ్చబ్దంగా వున్నాయి. స్వేచ్ఛగా వున్నాయి. ఆదివాసీలు అంతే స్వేచ్ఛగా, స్వచ్ఛంగా వున్నారు. నిజానికి వారే నాగరికులు! ప్రకృతి మనగలిగితేనే మన మనుగడ అన్నది గుర్తించారు. దాన్ని పదిలంగా కాపాడుకుంటున్నారు. ప్రతీదాన్ని 'మనీ మైండెడ్'తో కొలిచే ఏ టూరిజంవారి కన్నులూ ఇటు సోకకుండా వుంటే బాగుండు! ఈ చిక్కనైన అటవీసౌందర్యం ఆదివాసీల చేతిలోనే కలకాలం కొలువుంటే బాగుండు!

మా ఆలోచనలేమీ పట్టించుకోని వాహనం రాత్రికి మెట్టుపాళయంకు చేరింది. అక్కడ ఎనిమిది దాటితే భోజనం దొరకడం కష్టమే! అక్కడనే కాదు, ప్రతిచోటా అంతే! మొత్తానికి దొరికినదేదో తిని కడుపు నింపుకున్నాం. రోజంతా వనదేవత ఒడిలో ఆడుకుని అలసిసొలసి సొక్కిపోయామేమో... మాకు తెలీకుండానే క్షణాల్లో నిద్రాదేవత ఒడిలో వాలిపోయాం.

(ఊటీ టాయ్ ట్రైన్ ప్రయాణం, ఊటీ అందాలు, ముదుమలై అడవుల్లో ప్రయాణం వచ్చేవారం...)

అట్టమీది కథ

గనిలో పని
దిన దిన గండం

'ద డెవిల్స్ టనెల్' (దయ్యపు సొరంగం) అని బాల్డోమెరో లిలో 1904లో రాసిన కథ ఒకటుంది. ఖనిజాల వేటలో చీకట్లో కొండల్ని తొలుచుకుంటూ వెళ్లి, ప్రమాదాలు సంభవిస్తే ఆ చీకటి దయపైనే ఆధారపడే గని కార్మికుల కథ అది. అదేకాదు! లిలో రాసిన అనేక కథలు చిలీలోని గని కార్మికుల జీవితాలని చెప్పేవే!! ఇరవయ్యవ శతాబ్దపు తొలిరోజుల్లో రాసిన కథలు ప్రతి చిలీ పాఠశాల విద్యార్థి పాఠ్యాంశంలా చదువుతాడు. ఈ సంవత్సరం ఆగస్టు 6న శాన్ జోసెలో గని ప్రమాదంలో చిక్కుబడిపోయిన 33 మంది మైనర్లు ఆ పాఠాలు చదివినప్పుడు వారికి తమ భవిష్యత్తు తెలీకపోయి ఉండవచ్చు. ఆ కల్పిత కథలు రాసిన వందేళ్ల తరువాత కూడా గనుల్లో జీవితం, మైనర్ల జీవితాలు ఏ విధంగా ప్రమాదపుటంచుల్లో ఉంటాయో... శ్రమదోపిడీ ఎంత అమానుషంగా వుంటుందో అప్పుడు వారు ఊహించకపోవచ్చు. అసలు గనుల్లో పని ఎంత కఠినంగా వుంటుందో...ప్రమాదాలు సంభవిస్తే.. బయటి ప్రపంచాన్ని చూడడం ఎంత కష్టమో...ఈ వారం అట్టమీది కథలో చూద్దాం.

-డా॥కాకర్లమూడి విజయ్

ఆ ముప్ఫై ముగ్గురు చిలీ గని కార్మికులు ఎంతో కృషి తర్వాత అయినవారిని చేరుకున్నారు. ఆప్తులను అక్కున చేర్చుకున్నారు. అంతేకాదు! వంతులవారీ పనిచేస్తూ, తమతమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, అత్యంత మానసిక ఒత్తిడి సమయంలో కూడా ఎంత సమర్ధవంతంగా పని చేయగలరో ప్రపంచానికి చూపించారు. అసలు చిలీ శ్రామికులకు ఏ ప్రమాద పరిస్థితితులనైనా తట్టుకుని, విజయం సాధించడం అలవాటే. ప్రమాదంలో చిక్కుకున్నవారే కాదు. బయటివారు కూడా ఎంత తీవ్ర ప్రయత్నాలు చేశారో, గని నుండి అందరూ సజీవంగా బయట పడటం రుజువు చేస్తోంది. ఇటువంటి ప్రమాదమే 2006లో మెక్సికోలో జరిగినప్పుడు, బయటివారు సరైన ప్రయత్నాలు, చొరవ చూపక పోవడంతో 65 మంది శ్రామికులు సజీవ సమాధి అయిపోయారు. అలాంటిది చిలీలో రెండువేల పైచిలుకు అడుగుల లోతులో, రెండు నెలలపాటు మృత్యువుతో పోరాడి విజయం సాధించడం మానవ పటిమకు, సమిష్టి కృషి ఫలితాలకు నిదర్శనం.

అయితే – మానవ కృషి ఉన్నప్పటికీ, అసలు ప్రమాదం జరిగిన వెంటనే ప్రాణహాని జరగకపోవడం మాత్రం, అదృష్టమే. మరి ఇంకా ఎంతకాలం అటువంటి 'అదృష్టం'పై ఆధారపడి అతి ప్రమాదకర గనుల తవ్వకాలు కొనసాగించడం అన్నది ప్రస్తుతం అందర్నీ వేధిస్తున్న ప్రశ్న. ఇంత అభివృద్ధి చెందినా, ఇంకా మానవ ప్రాణాలకు సరైన విలువ లేకుండా అనిశ్చితమైన వ్యవస్థలోనే గనుల కార్యక్రమాలు చేయాలా?

చరిత్రకు పూర్వమే ప్రారంభం

మానవునికి పంచభూతాలను ఏ విధంగా తనకనుగుణంగా మలచుకోవచ్చో బాగా తెలుసు. ప్రకృతి వనరులన్నిటిని ఏదోరకంగా వాడుకుంటున్నాడు. వాడుకోచూస్తున్నాడు. భూమిని వ్యవసాయానికీ, నీటిని ప్రయాణానికీ ఉపయోగించుకున్న తరువాత భూమి లోపల ఏముందో తెలుసుకునే ప్రయత్నం ప్రారంభించాడు. భూగర్భంలో సొరంగాలు తవ్వి గనులను కనిపెట్టాడు. బొగ్గు నుండి వజ్రాల వరకు అనేకానేక ఖనిజాలను వెలికి తీశాడు. అవి వాయువు, లోహం, ద్రవం ఏదైనా కావచ్చు. వీటిలో కొన్ని భూమి పైపొరలలోనే లభిస్తాయి. ఇంకొన్ని వాటికోసం వందలాది, వేలాది అడుగుల లోతులకు వెళ్ళవలసి వస్తుంది.

మానవుడు భూమిని తన అవసరార్థం తవ్వడం ఎన్నడో ఆరంభించాడు. క్రీస్తుపూర్వ 600 ఏళ్ళ క్రితం తన పనిముట్లు, ఆయుధాలకోసం ప్రత్యేక శిలలను తవ్వగా, క్రీ.పూ. 3500 కల్లా రాగి, టిన్‌ని వెలికి తీయడం మొదలైంది. తీసే పదార్థాల వల్ల ఈ రెంటిని కనిపి ఇత్తడిని రూపొందించాడు. ఇలా గనుల నుండి తీసే పదార్థాల వల్ల లాభాలు. పొందవచ్చనీ, తద్వారా ఆర్థికంగా



నిలదొక్కుకోవచ్చనీ రోమన్లు ఆలోచించారు. వారు దండెత్తి దేశాలన్నింటిలోనూ గనులను స్వాధీన పరుచుకున్నారు.

క్రీ. శ. 400 ల్లో రోమన్ సామ్రాజ్యం అంతరించింది. మరో వెయ్యి ఏళ్లవరకు గని పనులలో చెప్పుకోదగ్గ మార్పులు రాలేదు. కానీ క్రీ.శ. 1400 కల్లా యూరప్‌లో ప్రత్యేకించి జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్‌లో బొగ్గు, ఇనుము ఇతర ఖనిజాల వెలికితీత ఊపందుకుంది. ఆ క్రమంలో దక్షిణ అమెరికాలోనూ మైనింగ్ అభివృద్ధి చెందింది. ఇప్పుడక్కడ వేలాది గనులు ఉన్నాయి. వేలాది కార్మికుల భూగర్భంలోకి దిగి, బంగారం, రాగి, బొగ్గు వంటివి బయటకు తీస్తున్నారు.

ఎంత సాంకేతిక ప్రగతి సాధించినా ఎన్ని రకాల యంత్రాల సాయం ఉన్నా గనులలో మనుషుల పాత్ర అధికం. పైగా, భూగర్భ గనులలో అనేకరకాల ప్రమాదాలూ అధికమే. ఒకప్పుడు ఆ ప్రమాదాలు చాలా ఎక్కువైనా, ఇప్పుడు సంపూర్ణంగా సమసిపోలేదు. అడపాదడపా జరుగుతూనే ఉన్నాయి. ప్రాణాలను హరిస్తూనే ఉన్నాయి. ఇటీవలే అటు చిలీలోనూ, చైనా లోనూ జరిగిన గని ప్రమాదాలు ఇందుకు నిదర్శనం.

ప్రమాదాలు అధికమే

గనులలో మనుషుల పరిస్థితి బహు దయనీయంగా ఉంటుంది. గని కార్మికుల జీవితాలు కూడా అలాగే ఉంటున్నాయి. గనులలో కార్మికుల శ్రేయస్సుకు చెప్పుకోదగ్గ వసతులు చాలా గనులలో లేవు. సుదూర సొరంగ మార్గాలు, వాటిలో పనిచేసే వారికి దాదాపు మృత్యుకుహరాలే. ప్రతిరోజూ గనిలో దిగేవాళ్లు మళ్లీ భూమ్మీద వెలుగు చూస్తామో లేదో అనుకుంటూనే వెళ్తుంటారు. ప్రాణ హాని అటుంచితే, ఆ సొరంగాలలో పనిచేసే భారీ యంత్రాల వల్లా కార్మికులకు ప్రమాదమే. చేతులు, కాళ్లు పోగొట్టుకున్న కార్మికులు అనేకమంది అందుకు సాక్ష్యం. గనులలో రక్షణ సదుపాయాలు సర్వత్రా చర్చనీయాంశమైనా అందుకు తీసుకున్న చర్యలు అంతగా లేవు.

సొరంగం పైకప్పు కూలిగానీ సొరంగం మూసుకుపోయి, అందులో చిక్కుకుపోయిగానీ, సరైన గాలి ప్రసరణ లేక గానీ, విషవాయువుల వల్ల గానీ ప్రాణాలు పోయే ప్రమాదం ఎక్కువ. పెన్సిల్వేనియా బొగ్గు గనులలో 2002 లో తొమ్మిదిమంది చిక్కుకున్నా, మొన్న చిలీ లో ముప్పై ముగ్గురు చిక్కుకున్నా వారంతా క్షేమంగా బయటికి రాగలిగారు. కానీ మార్చి 1906లో ఫ్రాన్స్‌లో జరిగిన ఘోర గని ప్రమాదంలో 1099 మంది (అందులో చాలా మంది పిల్లలున్నారు), 1942లో చైనాలో 1549 మంది చనిపోయారు. ఆ స్థాయి ప్రమాదాలు ఇప్పుడు లేవు గానీ, ఎప్పుడు ఎటువంటి ఉపద్రవం వచ్చిపడుతుందో కూడా చెప్పలేని స్థితిలో ఉన్నాము.

గనులు సాధారణంగా నిలువుగా కానీ, ఏటవాలుగా కానీ తవ్వుతారు. ప్రధాన సొరంగానికి ప్రక్కగా, సమాంతరంగా మరో సొరంగం కూడా తవ్వుతారు. ఈ సొరంగంలో నుండి కార్మికులు, యంత్రాలు వెళ్తాయి. అయితే సొరంగాలలో చాలా దూరాల వరకు గాలి బయటికి గానీ లోపలికి గానీ ప్రసరించే వెసులుబాటు ఉండదు. ఆ కారణంగా ఖనిజాల పరిసరాల నుండి మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వంటి వాయువులు విడుదలౌతాయి. అటువంటి ప్రమాదకర వాయువుల వల్ల రెండు రకాలుగా ప్రమాదం. అవి పీల్చితే వచ్చే ప్రమాదంతోపాటు వాటి కారణంగా పేలుళ్లు సంభవిస్తాయి. అటువంటి వాయువులను పసిగట్టే పనిముట్లు ఉన్నా, ప్రమాదాలు తక్కువ కావు.

గనిలో.....

ఇక తక్కువ కాంతి, అధిక వేడి, తేమ అన్నీ కలిసి శరీరంపై దుష్ప్రభావాన్ని చూపుతాయి. అటువంటి పరిస్థితులలో ఎంత ఆరోగ్యకరమైన వ్యక్తి కూడా ఎక్కువ కాలం పని చేయలేడు.

వీటికి తోడు ధూళి – ముఖ్యంగా ఖనిజాలకు సంబంధించిన సూక్ష్మ ధూళి–శ్వాస వ్యవస్థకు తీవ్ర విఘాతం కలిగిస్తాయి. ఆస్బెస్టాసిస్, సిలికోసిస్, న్యూమోకోనియోసిస్ (బ్లాక్ లంగ్ డిసీజ్) వంటివి వస్తాయి.

గనులలోకి గాలి ప్రసరణ కోసం సాధారణంగా ఒక పెద్ద ఫ్యానుని గని ముఖద్వారం దగ్గర అమరుస్తారు. ఆ గాలి ఒకవైపుకే వీస్తుంది. అదే గనులలో ప్రదక్షిణాలు చేస్తూ కాస్త తాజా గాలిని అందిస్తుంటుంది.

గనులలో తవ్వకాలకు భారీ యంత్రాలను వాడతారు. అవి విపరీతమైన శబ్దాలు చేస్తాయి. ఆ శబ్దాలు బయటనే మనకి చిరాగ్గా ఉంటాయి. ఇక సన్నని సొరంగ మార్గాలలో అవి ఏ స్థాయిలో ఉంటాయో ఊహించుకోవచ్చు. అవి 115 డిసిబెల్స్ దాటి వినికిడి సమస్యలు తెస్తాయి.

వాస్తవ పరిస్థితులలో గనులలో ప్రమాదాలను అంచనా వేయడం నిజంగా కష్టమే. కొత్త కొత్త ప్రదేశాలతో కొత్త కొత్త సమస్యలు వస్తుంటాయి. ఫ్యాక్టరీలలో అయితే సమస్య కనిపెట్టి దాన్ని పరిష్కరిస్తే సరిపోతుంది. గనులలో ఆ వెసులుబాటు లేదు కాబట్టి గని కార్మికులు మరింత జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది.

అసలు అలా చీకటి, మూసుకుపోయినట్టు ఉండే, ఇరుకు ప్రదేశాలలో మామూలు మనుషులు కొన్ని నిమిషాలపాటు కూడా ఉండలేరు. మరి గని కార్మికులు అటువంటి స్థలాలలో గంటల కొద్దీ కఠోర శ్రమ చేస్తుంటారు. వారికి ప్రమాదాల పట్ల అవగాహన ఉన్నా వారి స్థైర్యానికీ గుండె ధైర్యానికి జోహార్లు చెప్పుకోవలసిందే. చాలా దేశాలలో గని కార్మికులకు ఆదాయం గొప్పగా ఉండదు. అయినా ఆ పనిలో చేరిపోతుంటారు. చిలీ లాంటి దేశాలలో కార్మికుల వేతనాలు కాస్త మెరుగే అయినా, వాటితో వారంతా ధనికులు కాలేకపోతున్నారు. కారణం అధిక ధరలు! అందుచేత ఏ ఆశతో వారు గనులలో చేరతారో



అది నెరవేరక పోగా, కొన్ని ఏళ్ల తరబడి అదే పని చేస్తూ మగ్గిపోతుంటారు.

సాధారణంగా గని కార్మికులు 12 గంటల షిఫ్టులలో పనిచేస్తుంటారు. బరువైన సామగ్రిని మోసుకుని కార్మికులు ప్రత్యేకంగా చేయబడ్డ లిఫ్టులలో గనుల్లోకి దిగుతారు. అక్కడి నుండి కొంతదూరం నడుస్తారు. గని పరిమాణాన్ని బట్టి ప్రయాణ సమయాలు మారుతుంటాయి. ఇక అప్పటి నుండీ గంటల కొద్దీ పని చేస్తూనే ఉంటారు. కొన్ని గనులలో భోజనాన్ని కార్మికులు గనులలోకి తీసుకు వెళ్తారు. పని మధ్యలో అక్కడే భోజనాలు చేస్తారు. ఇక విశ్రాంతి అంటూ లేకుండా మళ్లీ పని. ఇతర ఉద్యోగాలలాగా సాయంత్రం చాయ్‌లూ, టిఫిన్లూ వంటి వాటి ఊసే ఉండదు. కాలకృత్యాలు కూడా అక్కడే తాత్కాలికంగా చేసుకున్న ఏర్పాట్లలోనే (ఎక్స్‌క్రిమెంట్ క్యానులు). మళ్లీ షిఫ్టు పూర్తయ్యే సమయానికి లిఫ్టులో బయటికి ప్రయాణం. అక్కడ గని స్నానాలగదుల్లో శుభ్రపడి ఇంటికి చేరతారు. ఆరుబయట ఆరుగంటలు పనిచేసే కూలీలు కూడా పనిపూర్తయ్యేసరికి తీవ్రంగా అలసిపోతారు. అటువంటిది అననుకూల పరిస్థితులతో అనుక్షణం శ్రమించడం మాటలు కాదు.

చిలీలో గనుల కార్యకలాపాలు ఎక్కువే!

చిలీ దేశపు ఆర్థికవ్యవస్థ స్థూలంగా ఖనిజాలు -ముఖ్యంగా రాగి, బంగారం ఉత్పత్తి, ఎగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రభుత్వ ఆదాయంలో మూడోవంతు రాగి ద్వారానే లభిస్తుంది. గనుల తవ్వకం ఆ దేశపు పేదలకు ఒక వరంలా మారింది. పేదరికం నుండి బయట పడటానికి అనేక మంది గని కార్మికులుగా మారుతుంటారు. వారి ఆశలను ఆసరాగా చేసుకుని అనేక చిన్న స్థాయి మైనింగ్ కార్యకలాపాలు విస్తరించాయి. అయితే అటువంటి చిన్నస్థాయి గనులలో సురక్షిత వ్యవస్థ లోపిస్తుంది. అది తెలిసి కూడా రిస్కు తీసుకుని పనిలో చేరే మొండితనాన్ని పేదరికం ఇస్తుంది. వ్యాపారులు మాత్రం పనివారి ధైర్యాన్ని క్యాష్ చేసుకుంటున్నారు. రెండు వేల (2000) సంవత్సరం నుండి ఏటా 30-35 మంది మైనింగ్ ప్రమాదంలో మరణిస్తున్నారు. అయినా ఎటువంటి భద్రతా చర్యలు తీసుకోవటం లేదు. సురక్షిత చర్యల వ్యవస్థ కొరవడిన గనులకు జరిమానాలు



తప్ప మరో చర్య లేదు. కొన్ని సార్లు గనులను మూసివేసినా యాజమాన్యం ఏదోలా వాటిని తిరిగి తెరుస్తూనే వున్నాయి.

చిలీలో రాగితోపాటు బంగారం, వెండి మాలిబ్డినమ్, ఇనుము, బొగ్గు గనుల కార్యకలాపాలూ అధికమే. దక్షిణ అమెరికాలో చిలీ రాగి గనుల శ్రామికులు అత్యధిక ఆదాయం పొందుతున్న వారిలో ఉన్నారు (నెలకి 300 డాలర్లు). అందుకు కారణం అక్కడి గనులలో పరిస్థితులే. తక్కువ క్షేమం అనుకున్న చిన్నపాటి గనులు పెద్ద గనులకంటే 20% అధిక జీతాలు అందిస్తున్నాయి. పెద్ద గనులలో ప్రమాదాలు అరుదు. అయినా చిలీలో దాదాపు లక్షా డెబ్బైవేల మంది కార్మికులకు ఉపాధి కల్పించే పరిశ్రమపై నిఘాకోసం ఉన్న ఇన్‌స్పెక్టర్లు కేవలం 20 మందే! అక్కడ 4500 కు పైగా గనులున్నాయి!

గనులలో పనిచేయడానికి చిలీ ప్రజలు ఎక్కువ ఆసక్తి కనబరుస్తారుగానీ, ప్రపంచంలోని ఏ గనులలోను సంపూర్ణ రక్షణ వ్యవస్థ లేదు. ఇరవయ్యో శతాబ్దం నుండి గనుల ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని నిపుణులు అంటున్నా ప్రమాదాలు లేకపోవడమంటూ ఏనాడూ లేదు. కచ్చితమైన సమాచారం అందుబాటులో లేకపోయినా, గనుల ప్రమాదాలలో ఏటా కనీసం 1200 మంది ప్రాణాలు కోల్పోతారని అంచనా.

మైనింగ్ పరిశ్రమలో ప్రపంచవ్యాప్తంగా 1 శాతానికి ఉపాధి ఉంటే దానివలన 8 శాతం ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతున్నాయి. చైనాలో ప్రపంచంలో అతి పెద్ద మైనింగ్ పరిశ్రమ ఉంది. ప్రపంచ బొగ్గు ఉత్పత్తి లో 40 శాతం చైనా నుండే వస్తుంది. అయితే మైనింగ్ మరణాలు చైనాలోనూ ఎక్కువే!

అసలు మైనింగ్ శ్రామికుల ప్రాణాలకు విలువనిచ్చే దేశాలు లేవనే చెప్పాలి. సరైన సమగ్రమైన రక్షణ వ్యవస్థను కల్పించడం, దానిని ఎల్లప్పుడూ సమర్థవంతంగా పనిచేసేలా చూడటం

రెండు నెలల భూగర్భ బందిఖానా

శాన్ జోసె గనిలో ఆగస్టు 5న ఒక సొరంగం గోడ కూలి, అందులో 33 మంది కార్మికులు బందీలయ్యారు. భూమికి రెండువేల మీటర్లకు పైగా లోతులో చిక్కుకుపోయారు. బయటకు తీసే ప్రయత్నాలు ప్రారంభం కాక ముందే వాళ్లు అతి తక్కువ ఆహారంతో సర్దుకుపోవడానికి సిద్ధపడ్డారు. సహాయం అందేవరకూ తమ దగ్గరున్న కొద్దిపాటి (రెండు రోజులకు సరిపడే) ఆహారంతోనే మనగలిగేలా సమాయత్తమయ్యారు. అదే భోజనాన్ని వాళ్లు, రెండు వారాలు వినియోగించుకున్నారు!

ఆగస్టు 5 : గని సొరంగం కూలి 33 కార్మికులను బందీ చేసింది.

ఆగస్టు 7: చిక్కుకున్న వారిని వెదికే ప్రయత్నాలకు మరో కూలిన గోడ విఘాతం కలిగించింది.

ఆగస్టు 9: చిలీ అధ్యక్షుడు పెరు, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాల సాయం కోరారు.

ఆగస్టు 22: రక్షణ ప్రయత్నాలలో చేసిన మూడు 'బోర్'లలో ఒక డ్రిల్ కార్మికులున్న ప్రదేశానికి చేరింది. తామందరమూ క్షేమమే అని ఒక సందేశం పంపారు.

ఆగస్టు 23: కార్మికులకు ఆహారం, నీరు, ప్రాణవాయువు, మందులు పంపారు.

ఆగస్టు 30: కార్మికులను పైకి తీసుకురావడానికి 50 అడుగుల రంధ్రం చేయడం ప్రారంభం.

అక్టోబరు 9 : అరవై ఆరు రోజుల తరువాత ఆ డ్రిల్ కార్మికులున్న ప్రదేశానికి చేరింది.

అక్టోబరు 12: ఒక్కొక్కరినీ పైకి లాగే కార్యక్రమం.



ఖర్చుతో కూడిన పని. అందువల్ల లాభాలనాశించే చిన్న చిన్న గని యాజమాన్యాలు వాటి జోలికి పోవు. అంతకంటే అధికారులు విధించే జరిమానాలే తక్కువనే భావనతో కాలం గడిపేస్తుంటాయి. నిబంధనలు పుష్కలంగా ఉన్నా, వాటిని అమలు పరచక పోవడమే ప్రమాదాలకు కారణమంటున్నారు నిపుణులు. దానికి తోడు అటువంటి ప్రమాదకరమైన పరిస్థితులలోనూ పనిచేయడానికి సిద్ధంగా ఉన్నవారు సులభంగా (చవకగా కాదు) దొరకడం వల్ల గనులలో రక్షణ వ్యవస్థను మెరుగు పరచవలసిన అవసరం యాజమాన్యాలకు కనిపించడం లేదు. ఈ పరిస్థితి ప్రైవేటు గనులలో ఎక్కువ. ప్రైవేటు గనులలో పనివారికి సురక్షితమైన వాతావరణం సంగతి అటుంచి, అసలు ప్రాథమిక స్థాయి సౌకర్యాలూ, వసతులూ కరువే అనేది పచ్చివాస్తవం.

శాన్‌జోసె గని ప్రమాదం

మొన్న సురక్షితంగా బయటపడ్డ 33 మంది కార్మికులు ప్రమాదానికి గురయ్యింది శాన్‌జోసె గనిలో. ఈ గనిలో రాగి, బంగారం వెలికితీస్తారు. ముప్పై ముగ్గురు కార్మికులు 2,362 అడుగుల కింద ఉండగా గనిలో ఒకభాగం కూలిపోయింది. చిక్కుకున్న వారిని వెలికితీసే ప్రయత్నాలు ప్రారంభించే లోపలే మరో చోట గని మూసుకుపోయింది.

ప్రమాదం జరిగిన 17 రోజుల తరువాతగానీ అందరూ సురక్షితంగానే ఉన్నారన్న విషయం బయటివారికి తెలియలేదు. వెంటనే ఆహారపదార్థాలూ నీరూ వారికి పంపించారు. లోపలివారు తమకు ఒక కిమీ పొడవు సొరంగం మాత్రమే అనుకూలంగా ఉందని తెలిపారు. ఇక అక్కడి నుండి మూడు రంధ్రాలు చేయడం ప్రారంభమైంది. ఇదే సమయంలో గనిలో చిక్కుకున్నవారి ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు సమాచార వ్యవస్థ ఏర్పాటైంది. బయట ఉన్న కుటుంబ సభ్యుల నుంచి లేఖలు కిందికి వెళ్ళాయి. కింది వారి నుండి సమాచారం బయటకు వచ్చింది. కింది వారు తమ వీడియోలను కూడా పైకి అందించారు.

ముప్పైముగ్గురు కార్మికులు మూడు జట్లుగా విడిపోయి తమకు అలవాటైన షిఫ్టుల ప్రకారం పని చేయసాగారు. తమవారి ఉత్తరాలు అందుకోవడం, వాటికి బదులు రాయడం, పైనుండి పడే మట్టిని శుభ్రం చేయడంతోపాటు తమను పైకి లాగే 'నాళిక' (దీన్ని నాసా



రూపొందించింది) లో పట్టడానికి అనువుగా బరువు తగ్గడానికీ కృషి చేశారు.

గని బయట వారి కుటుంబ సభ్యులు గుడారాలు వేసుకుని ఉన్నారు. వారి పిల్లలకు ప్రత్యేకంగా పాఠశాలలూ రూపొందాయి.

ఇంతలో, ప్లాన్ 'బి' ద్వారా వేసిన బోర్ అక్టోబరు 9న గని కార్మికులున్న ప్రదేశానికి చేరింది. ఆ రంధ్రంలో 16 ఆరు మీటర్ల గొట్టాలు దించారు. దానిలో 'రక్షణ నాళిక' నడవాలి. ఆ నాళిక పేరు 'ఫీనిక్స్'. అనేక పరీక్షల తరువాత అక్టోబరు 13న గొన్జాలెజ్ అనే వ్యక్తిని కిందికి పంపారు. అతను అక్కడి స్థితిగతులు వివరించడానికి తిరిగి పైకి రావాల్సిఉంది. కానీ అతను దిగిపోయి, ఎవలాస్ అనే కార్మికుడిని పైకి పంపాడు. దాదాపు రెండు నెలలు భూమికి అరమైలు కింద జీవితం కోసం పోరాడిన వారు ఒక్కొక్కరుగా వెలుగు చూడటం ప్రారంభమైంది. ఆ ఎడారి కాంతిని తట్టుకోవడానికి వారికి ప్రత్యేకంగా నల్ల కళ్లజోళ్లు అందించారు.

ఇప్పుడు గనులలో రక్షణ గురించి ప్రస్తావన వచ్చింది. కానీ, చిలీలో సాధారణంగా వారం రోజులపాటు రోజుకి 24 గంటలు పని ఉంటుంది. మరో వారం ఆఫ్, దుర్ఘటన జరిగిన సమయంలో (ఆగష్టు5) కొంతమంది ఓవర్‌టైమ్ చేస్తున్నారు. ఓవర్ టైమ్‌లో భత్యం రెట్టింపు ఉంటుంది. (రోజుకి దాదాపు 210 డాలర్లు). ఆ డబ్బుకి ఆశపడే చాలామంది వేళ్ల చేతులు ప్రమాదాలలో తెగిపోయినా తెగించి పనిచేస్తుంటారు. ఇక్కడి గనుల్లో ఏళ్ల తరబడి పని చేసేవారున్నారు. ఏదో ఒకరోజు వారు బయటి ప్రపంచం చూడలేము అనుకునే అందుకు సిద్ధమౌతుంటారు. కాస్త వయసు పైబడిన వారికి చిలీలో బతుకు తెరువు దొరకడం కష్టం.

స్వార్థపరులు వ్యాపారం చేస్తే ఫలితాలు ఈ విధంగానే ఉంటాయి. మరో పక్క, పేదరికం మనిషిని ఎంతటి తెగింపుకు తీసుకువెళ్తుందో గని కార్మికుల జీవనం తెలియచేస్తుంది. సాంకేతికత ఇంత అభివృద్ధి చెందిన దశలోకూడా అలసత్వం వల్ల ప్రమాదాలు (నివారించగలిగే ప్రమాదాలు) జరగడం అన్యాయం కదూ!

అతి లోతైన గనులు, బావులు

మానవుడు భూమిలో తవ్విన గనులు గానీ, బావులు గానీ సహజంగా ఏర్పడ్డ అతి లోతైన కందకం - పసిఫిక్ మహాసముద్రంలోని మేరియానా ట్రెంచ్ కన్నా కాస్త లోతైనవే!

చిలీ లోని శాన్ జోసె గని - 2, 257 అడుగులు

దక్షిణాఫ్రికాలోని టావ్‌టోనా బంగారుగని -12, 800 అడుగులు

మేరియానా ట్రెంచ్ (పిసిఫిక్ మహాసముద్రం) 35, 994 అడుగులు

'డీప్ వాటర్ హొరైజన్' తవ్విన అతి లోతైన నూనె బావి - 35, 055 అడుగులు అయితే వీటిలో మానవులు వెళ్ళిన అతి లోతైన స్థలం టావ్‌టోనా బంగారుగని.



కథ

మల్లె మనసు



పచ్చని పంటపొలాల వెంట చెట్టా'పట్టా' లేసుకుని పరుగులుదీస్తోంది తుంగభద్ర ఎక్స్‌ప్రెస్.

నేను విండో లోంచి బయటికి చూస్తూ, ప్రకృతికి పులకిస్తూ, పైరగాలికి పరవశిస్తూ కొత్త బంగారులోకంలో విహరిస్తున్నాను. నగర కాలుష్యాల్లో అనుభూతి కోల్పోయిన నాకు ఈ రైలు ప్రయాణం ఒక మధురభావన.

ఒక మనోల్లాస ఆవిష్కరణ.

నా చేతిలో తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' జోలువారుతోంది. ఆకుపచ్చని ధాత్రి ఇంద్రధనస్సు రంగులద్దుకుంటోంది. ఎంత ఆహ్లాదం?! ఎంత ఆనందం?! నిజంగా ప్రకృతి, మనిషి జీవితాన్ని ఎంతో ప్రభావితం చేస్తుంది. నిత్యం మూసీనది ఒడ్డున ముక్కుమూసుకుని నడిచే నేను ఈ స్వచ్ఛమైన గాలిని గుండెల నిండా పీల్చుకోవడం, ఆసక్తినీ, అనురక్తినీ పెంచుకోవడం ఆనందమే కదా! మనస్సు పురివిప్పిన మయూరం కాకుండా ఆగుతుందా?! ఆ అనుభూతుల పరిమళాన్ని ఆస్వాదిస్తున్న నాకు ఎవరో పిలిచినట్టు అనిపించడంతో ఉలిక్కిపడి చూశాను.

"కొంచెం సర్దుకో బాబూ!" డెబ్బైయేళ్ల పెద్దాయన ఆయాసంతో రొప్పుతూ అడిగాడు.

"రండి తాతగారూ.. మీరు కూర్చోండి" అని లేచినిలబడబోయాను. ఆయన నాభుజం మీద చెయ్యివేసి సున్నితంగా వారిస్తూ" నీ సీటివ్వమని అడగలేదు నాయనా... సర్దుకుందామన్నాను. కూర్చో...' అన్నారు. దాంతో ఇద్దరం ఒకే సీట్లో సర్దుకు కూర్చున్నాం. మళ్లీ 'అమృతం కురిసిన రాత్రి'లోకి అడుగుపెట్టాను.

"మల్లెపూలు.. మల్లె పూలమ్మా...!" ఓ మహిళ ఒక గంపలో మల్లెపూల దండల్ని పెట్టుకుని అమ్మడానికి వచ్చింది. ఆమె 'మల్లెపూలమ్మా' అని పలకడంలో ఒక వింత వుండటంతో పుస్తకం లోంచి తలెత్తి చూశాను. ముప్పైయేళ్ల వయసుంటుంది. చామన చాయలో వున్నప్పటికీ అందంగా వుంది. ఇంకా చెప్పాలంటే పల్లెటూరంత అమాయకంగా వుంది. కానీ నుదుటన బొట్టు, మెడలో నల్లపూసలు, చేతులకి గాజులు లేవు. అంత చిన్న వయసులోనే భర్తని కోల్పోయి వుండటంతో మనసు చివుక్కుమంది. ఆడవాళ్లనందరినీ పువ్వులు కొనుక్కోమని అడుగుతోంది.. కాదు బతిమలాడుతోంది. ఎవరూ కొనడం లేదు సరికదా ఆమెని చూడటమే మహా పాపం అన్నట్టు తలలు తిప్పుకుంటున్నారు.

పువ్వులు తాజాగా వున్నాయి. మాలగా అల్లిన తీరు కూడా బావుంది. మరీ వాళ్లెందుకు కొనడం లేదు?! ఎందుకలా మొహాలు తిప్పుకుంటున్నారు?! నన్ను ఆశ్చర్యానికే కాదు ఆలోచనకీ గురిచేసింది.

"మూరెంత?!" అడిగింది ఓ నడివయస్కురాలు.

"అయిదు రూపాయలమ్మా..." చెప్పింది.

"అయిదు రూపాయలా...! వద్దులే...!" మూతి తిప్పుకుంది.

"అవనమ్మా.. తాజాగా వున్నాయి తీసుకోండి."

"నువ్వు అమ్ముతోంది మల్లెపూలు.. బంగారం కాదు...!"

"అలా అంటారేంటమ్మా... పెళ్లిళ్ల సీజన్‌కదా... మార్కెట్‌లో పువ్వులు దొరకడం లేదమ్మా...'

"వూ... బానే వుంది. సంబందం..." మూతి మూడు వంకరలు తిప్పింది ఆవిడ.

"ఎలా అవుతుందీ... నువ్వు బంగారం రేటు చెప్పినట్టు చెప్తే..." "సరేమ్మా అయితే... మూర నాలుగు రూపాయల కిస్తాను. ఎన్ని మూరలు కావాలో తీసుకోండి.."

"నాలుగూ లేదు గీలుగూ లేదు. అయిదు రూపాయలకి రెండు మూరలిస్తే ఇవ్వు. లేదంటే అవతలకి వెళ్లు..." బిచ్చగాళ్లని ఈ సడించుకున్నట్టు మాట్లాడింది.

ఈ సంభాషణని గుడ్లప్పగించి నోరెళ్లబెట్టి చూస్తున్న ఆడవాళ్లు కొందరయితే, చెవులు కొరుక్కుంటున్న వాళ్లు మరికొందరు.. జరగరాని ఘోరమేదో జరిగి పోతోందన్నట్టు వాళ్లలా ప్రవర్తిస్తోంటే నేను మరింత విస్మయానికి గురయ్యాను.

గత్యంతరం లేని స్థితిలో అయిదురూపాయలకి రెండు మూరల పూలిచ్చి ముందుకు కదిలిందామె.

పువ్వులు కొన్న నడివయస్కురాలు తాజాగా వున్న వాటిని చూసి మురిసిపోతూ కొప్పులో పెట్టుకోబోయింది ఆ మురిసిపోవడంలో చౌకగా కొట్టేశానన్న కించిత్ గర్వం కూడా వుంది. ఆమె దగ్గరకి అమాంతం ముగ్గురు అమ్మలక్కలు వచ్చి పువ్వులు పెట్టుకోవద్దని వాదించారు.

నాతో పాటు, నా పక్కనే సర్దుకు కూర్చున్న తాతగారు కూడా అవాక్కయ్యారు.

"వితంతువు దగ్గర ముత్తయిదువ పువ్వులు కొన్నారేమిటండీ..." అని ఒకావిడ "ఆ గాజుల్లేని మొండి చేతి మూర పువ్వులు కొంటే అశుభం తెలుసా?!" అంటూ మరో ఆవిడ "మీకు కళ్లతో సైగ చేసి చెబుదామంటే మీరసలు మావైపే చూడకుండా ఆ ముదనష్టపు దాన్నే చూస్తున్నారాయే..!" అని ఇంకో ఆవిడ అలా తలా ఒక మాట మాట్లాడి చివరికి నడివయస్కురాలితో ఆ పూలమాలని బయటికి విసిరికొట్టించారు. తర్వాత ఘనకార్యం సాధించినట్టు గర్వంగా ఫీలయ్యారు.

ఏంటీ?! వితంతువు పువ్వులు అమ్మకూడదా?! అవి కొంటే అశుభమా?! అనర్థాలు జరుగుతాయా?! ఆడవాళ్లు అయిదోతనం కోల్పోతారా?! ఏ శాస్త్రం చెప్పింది?! ఏ మహానుభావుడు ప్రవచించాడు! ఆడవాళ్లయి వుండి సాటి ఆడదాని గురించి అంత నిర్దయగా మాట్లాడతారా?! మల్లెలకి లేని మలినం ఈ మనుషుల్లో ఎందుకు?! నా మస్తిష్కంలో ఆలోచనల హోరు.

కాసేపయ్యాక

"తాతగారూ.. ఇందాకటి సంఘటన మీరూ చూశారు కదా.. వితంతువు పువ్వులు అమ్మకూడదా?! ఏ శాస్త్రమైనా అపచారమని చెప్పిందా?!" తను అనుభవజ్ఞుడైన వ్యక్తి కాబట్టి అడిగాను.

"అలాగని ఏ శాస్త్రమా చెప్పలేదు బాబూ.. ఉదర పోషణార్థం ఎవరికి తోచిన పనివాళ్లు చేసుకుని బతకడంలో ఏ తప్పులేదు. దోషం అంతకన్నాలేదు.." ఖుషిలా నవ్వాడాయన.

"మరి ఇందాక ఆ ఆడవాళ్లు...?"

"అదంతా వాళ్ల చాదస్తం.. అనవసరమైన రాద్ధాంతం తగుదనమ్మా' అంటూ 'అన్ని విషయాలోనూ తల దూర్చడం ఆడవాళ్లకు అలవాటేగా..'! అని మళ్లీ నవ్వాడు.

ఆరునెలల తర్వాత

మళ్లీ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌లోనే నా ప్రయాణం. కర్నూల్ నుంచి కాచిగూడకు.. ఈసారి నా చేతుల్లో శ్రీశ్రీ మహాప్రస్థానం రెపరెపలాడుతోంది. ఒక్కో కవిత చదువుతుంటే రక్త ప్రసరణలో చిన్నపాటి ఆవేశపూరిత చలనం. అద్భుతమైన కవితలు. శ్రీశ్రీ అన్నట్టు అనర్గళం అనితరసాధ్యం ఆయన మార్గం.. కవితా! ఓ కవితా! చదువుతూ మైమరచిపోయాను.

'మల్లె పూలు.. మల్లె పూలమ్మా...' ప్రత్యేకమైన లయవిన్యాసం పరిచయం వున్న ఆ గొంతు విని తలెత్తి చూశాను. అంతే పిడుగుపాటుకు లోనయ్యాను. నా కళ్లను నేనే నమ్మలేనంత నమ్మశక్యం కాని దృశ్యం.! ఆరునెలల క్రితం వితంతువుగా కనిపించిన ఆ పువ్వులమ్మే ఆమె ఇప్పుడు నిండు ముత్తయిదువులా... నుదుటన పెద్ద బొట్టు, చేతులకి మట్టి గాజులు, మెడలో నల్లపూసల తాడు, జడలో మల్లెపూలు...

ఆమె మానాన ఆమె పువ్వులమ్ముతోంది. ఆడవాళ్లు పోటీపడి మూరలకు మూరలు కొంటున్నారు.

"అమ్మాయి మహాలక్ష్మిలా వుంది.' అంది ఒకావిడ.

'అవునండీ... నిండు ముత్తయిదువుకదా...!' అంది మరొకావిడ.

'ఇలాంటి అమ్మాయి దగ్గర పువ్వులు కొంటే మంచిది. మాంగల్యం పదికాలల పాటు చల్లగా వుంటుంది' అంది ఓ నడివయస్కురాలు. అలా ఎవరికి తోచినట్టు వాళ్లు పువ్వులమ్మే ఆవిడని మెచ్చుకుంటున్నారు. మూరలకి మూరలు నవ్వుతూ కొలిచి, అడిగిన వాళ్లకి ఇస్తూ, డబ్బు నోట్లని సంచిలో వేసుకుంటోంది పువ్వులమ్మే ఆవిడ.

భార్య పాడెమీద శవమై వుండగానే మళ్లీ మనువాడటానికి పెళ్లి సంబంధం చూడమంటాడు మగవాడు. అందరూ అలాంటి వాళ్లే కాకపోయినా అధిక సంఖ్యలో పురుషపుంగవులు అలాగే వుంటారు. కానీ....ఇక్కడ పూలమ్మే వితంతువు మళ్లీ ముత్తయిదువు ఎలా అయ్యింది? ఎవరినైనా మళ్లీ పెళ్లి చేసుకుందా?! పువ్వులమ్మే ఆవిడ విషయంలో ఏం జరిగింది?! ఏదో జరిగింది?! బహుశా అదే జరిగిందా? ఆలోచనతో పాటు తెలుసుకోవాలన్న ఆరాటం నాలో నాతో పోటీపడుతోంది.

గంపలోని మల్లెలు నిముషాల్లో అమ్ముడుపోయాయి. ఆ పూట సంపాదనని ఆమె నోట్లరూపంలో తృప్తిగా చూసుకుందామె.

'షాద్‌నగర్' వచ్చింది. పువ్వులమ్మే ఆవిడ దిగిపోయింది. విషయం తెలుసుకోవాలన్న నా ఆరాటానికి క్రాసింగ్ రూపంలో రైలు కొంత సహకరించింది. నేను ఆదుర్దాగా దిగి ఆమె వెళ్లిన వైపే పరుగు తీశాను. ఒక చోట ఒక చెట్టు చాటున ఆమె ఏమో చేస్తోంది. దగ్గరగా వెళ్లి చూసిన నాకు ఆ దృశ్యం నిర్ఘాంతపోయేలా చేసింది. ఆమె నుదుటన వున్న బొట్టును చెరిపేసుకుని, చేతులకున్న గాజులని తీసేస్తోంది.

"వితంతువు దగ్గర ముత్తయిదువ పువ్వులు కొన్నారేమిటండీ..." అని ఒకావిడ.. "ఆ గాజుల్లేని మొండి చేతి మూర పువ్వులు కొంటే అశుభం తెలుసా?!" అంటూ మరో ఆవిడ "మీకు కళ్లతో సైగ చేసి చెబుదామంటే మీరసలు మావైపే చూడకుండా ఆ ముదనష్టపు దాన్నే చూస్తున్నారాయే..!" అని ఇంకో ఆవిడ అలా తలా ఒక మాట మాట్లాడి చివరికి నడివయస్కురాలితో ఆ పూలమాలని బయటికి విసిరికొట్టించారు. తర్వాత ఘనకార్యం సాధించినట్టు గర్వంగా ఫీలయ్యారు.

ఏంటీ?! వితంతువు పువ్వులు అమ్మకూడదా?! అవి కొంటే అశుభమా?! అనర్థాలు జరుగుతాయా?! ఆడవాళ్లు అయిదోతనం కోల్పోతారా?! ఏ శాస్త్రం చెప్పింది?! ఏ మహానుభావుడు ప్రవచించాడు! ఆడవాళ్లయి వుండి సాటి ఆడదాని గురించి అంత నిర్దయగా మాట్లాడతారా?! మల్లెలకి లేని మలినం ఈ మనుషుల్లో ఎందుకు?! నా మస్తిష్కంలో ఆలోచనల హోరు.

అంటే ఆవిడ ముత్తయిదువులా నటిస్తోందా?! ఎందుకు?! అని ఆలోచిస్తూ రెండడుగులు ముందుకేశాను. నా షూస్ తగిలి అక్కడి ఎండుటాకులు శబ్దం చేశాయి. ఆ అలికిడికి ఆమె తలతిప్పి చూసింది. నన్ను చూసి భయంతో నిలువెల్లా వణికిపోయింది. దొరికిపోయానన్న భావన ఆమెని తల దించుకునేలా చేసింది. నా మనసు ద్రవించింది.

"అమ్మా.. నువ్వే తప్పు చేయలేదు. తల దించుకోవాల్సింది. నువ్వు కాదు మనిషిని మనిషిగా అర్థం చేసుకొని వాళ్లు..."

"సార్...!" ఆశ్చర్యంగా తలెత్తి చూసిందామె

"అవునమ్మా.. ' అన్నాను స్థిరంగా

"రోడ్డు యాక్సిడెంట్‌లో భర్తని పోగొట్టుకుని, పిల్లలను పోషించుకోవడానికి పువ్వులు తోటల దగ్గరకొని తీసుకొచ్చి అమ్మడం మొదలు పెట్టాను సార్. కానీ వితంతువునని నా దగ్గర ఎవరూ పువ్వులు కొనేవాళ్లు కాదు. పువ్వులన్నీ వాడిపోయేవి. నా బిడ్డల కడుపులు మాడి పోయేవి. పస్తులతో పిల్లలను వుంచలేక ఇలా ముత్తయిదువులా నటిస్తూ అందరినీ మోసం చేస్తున్నాను. నన్ను క్షమించండి బాబూ.." అంటే నా కాళ్ల మీద పడబోయింది. ఆమెని వారించాను.

"ఆర్నెల్ల క్రితం వితంతువుగా కనిపించిన నువ్వు ఈరోజిలా కనిపించేసరికి ఏ జరిగిందో అడిగి తెలుసుకోవాలని ఇలా వచ్చానే తప్ప నాకెలాంటి దురుద్దేశాలు లేవమ్మా..."

"సార్ ..! అంటూ కన్నీళ్లు తుడుచుకుని చేతులు జోడించిందామె.

"నువ్వు చేస్తున్నది తప్పు కాదు. అసలు ఏశాస్త్రమూ వితంతువు పువ్వులు అమ్మకూడదని చెప్పలేదు. కొందరు ఆడవాళ్లే అతిగా ఊహించుకొని, మూర్ఖంగా ప్రవర్తిస్తునారు"

"సార్...!" జోడించిన చేతులతో ఆరాధనపూర్వకంగా చూసింది. 'నన్ను నీ తోబుట్టువు అనుకోమ్మా.. నీ పిల్లలను హైదరాబాద్‌లో మంచి స్కూల్‌లో చేర్పిస్తాను. వాళ్లకి అక్కడే వసతి కల్పించే ఏర్పాటు చేస్తాను. ఓ రెండ్రోజుల్లో తుంగభద్ర రైలులోనే కలుద్దాం అమ్మా..!" అని ధైర్యం చెప్పాను.

"చాలా సంతోషం సార్.." అంది ఆనందభాష్పాలతో..

"థాంక్స్ చెప్పవా మరి...!"

"మీకు ఎలా చెప్పాలో తెలియడం లేదుసార్...!" అని తడబడింది.

"అన్యాయం... నేను నిన్ను చెల్లెమ్మలా భావిస్తే నువ్వు నన్ను అన్నయ్య అని కదా పిలవాల్సింది... సార్ ...సార్ అని అంటావేంటి?!"

"అన్నయ్యా...!" ఆనందంతో పలికింది.

'హా.. అలా పిలవాలి. నేను నీకు అన్నయ్య అయినప్పుడు నా భార్య నీకు ఏమౌతుంది?! వదిన...!

"మరి వట్టి థ్యాంక్సేనా మీ వదినకి ఏవన్నా నీ చేత్తో కొన్ని మల్లెపూలు పంపేదుందా లేదా?!"

ఆ మాటలకు పులకించిపోయిన ఆవిడ, గంపలో మిగిలిన కొన్ని పువ్వుల్ని ఒక పేపర్‌లో పొట్లం కట్టి నాకు అందించింది.

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి మల్లెలు మురిసిపోయి మరింత పరిమళాల్ని వెదజల్లుతున్నాయి.

★

కొత్త పుస్తకాలు

ఆదర్శ ప్రచురణకర్త 'అనుభవాలు - జ్ఞాపకాలు'

"1948 - 49-50 సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం ఆంధ్రా ప్రాంతంలో 200 మంది కామ్రేడ్స్‌ను కాల్చి చంపింది. ఈపుస్తకాన్ని ఆ అమరవీరులకు అంకితం చేశారు (తెలంగాణా సాయుధ పోరాట కాలం). "తన గురించి తన కాలాన్ని గురించి రాసే వాడొక్కడే సర్వ ప్రజల్ని గురించి సర్వకాలాల్ని గురించి రాసేవాడుగా గుర్తింపు పొందుతాడు" అంటారు షెల్లీ. సరిగ్గా పెరుమాళ్ళు గారు ఆ పనిని నిజాయితీతో, నిబద్ధతతో నిర్వర్తించారు. ఈ పుస్తకం రాసిన - ప్రచురణకర్తగా ఎంతో బాధ్యతాయుతంగా విలువైన - అభ్యుదయ సాహిత్య ముద్రణ చేశారు. పెరుమాళ్ళుగారు - భారత స్వాతంత్ర్య పోరాట సంగ్రామ చరిత్ర / షహీద్ భగత్ సింగ్/ విప్లవసేనాని, చంద్రశేఖర అజాద్/ బోసు గదర్ వీరులు/ నేనూ- నాదేశం (దరిశి చెంచయ్య)/ పృథ్వీసింగ్ / వర విక్రయం / కన్యాశుల్కం/ మధుసేన/ అండమాన్ జైలులో విప్లవకారులు/ చిట్టగాంగ్ విప్లవ వీరులు/ నేటి చైనా, భారత మేధావులు, సుందరయ్యా గారి విశిష్టరచన: వీర తెలంగాణ - విప్లవ పోరాటం గుణపాఠాలు, కామ్రేడ్ స్టాలిన్ జీవితం/ జాతుల సమస్య / ఆదర్శ కుటుంబాలు, తెలుగు సంస్కృతి మార్క్సిజం స్వభావం రాహుల్ సాంకృత్యాయన్ చరిత్ర లాంటి మహత్తర గ్రంధాలు ముద్రించిన ప్రచురణకర్తగా జయంతి పెరుమాళ్ళు గారి జీవితం ధన్యత నొందింది. మీరట్ కుట్ర కేసు లాహోరు కుట్ర కేసు, కాకోరి కుట్రకేసు, కాకినాడ బాంబుకేసు, మద్రాసు బాంబుకేసం దేశభక్తులపై కుట్ర కేసులు 1948 - 50 సంవత్సరాల మధ్య కాలంలో (సాయుధ పోరాటం) ఆంధ్రప్రాంతంలో చనిపోయిన చాలా మంది కామ్రేడ్స్ చరిత్రల్ని ప్రచురించలేకపోయాననే అసంతృప్తి - తీరని కోరిక(లు)గా మిగిలిపోయాయన్న మువ్వల పెరుమాళ్ళు గారి ఆవేదనకు చేతులెత్తి మొక్కాలి. 1942లో కమ్యూనిస్టు పార్టీలో చేరి 1952 వరకు పనిచేయడం. మూడు సంవత్సరాలు అజ్ఞాతవాసం ... 1953-55 వరకు నవశక్తి బుక్ షాపు, 1955 లో జయంతి పబ్లికేషన్స్ స్థాపన.. రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలు... స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు - ప్రచురణలు.. వీరిలోని సోషలిస్ట్ దృక్పథానికి తార్కాణాలు... అరెస్టులు విదేశీ పర్యటనలు, విచ్ఛిన్న శక్తుల దాడులు.. నాటి నేతల త్యాగాలు బాగా రాశారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కా॥ పుచ్చలపల్లి సుందరయ్యాగారితో పెరుమాళ్ళుగారి అనుభవాలు.. తొలి రోజుల్లో, విజయవాడలో షాపు ఎంప్లాయ్‌గా ఆయన పని చేయడం ఆ కష్టసుఖాలు.. నాటి బెజవాడ కమ్యూనిస్టు ఉద్యమనేతలతో పెరుమాళ్ళుగారి కృషి... చండ్ర రాజేశ్వరరావు గారితో అనుభవాలు, రాజకీయ పాఠశాలల్లో వారు పాల్గొన్న తీరు - నాటి పరిస్థితులు.. పబ్లిషర్స్ అండ్ బుక్ సెల్లర్స్ అసోసియేషన్ స్థాపన- గ్రంథాలయ స్థాపన- (సొంతవూరిలో) ఆరు అణాలతో 2 పూటలా భోజనం, టీ టిఫిన్, లభించే నాటి ధరలు.. ఆసక్తికరమైన ఎన్నో అంశాలు.. ఈ చిన్న పుస్తకంలో గత జ్ఞాపకాలు..అమ్మ పేరులా.. చిన్ననాటి బాల్యంలా.. వర్షం పడినపుడు గ్రామసీమల్లో పార్టీ సభ్యులకు కార్యకర్తలకు - (కాండేట్ సభ్యులతో సహా) ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ శ్రేయోభిలాషులకు.. అభ్యుదయ ప్రగతిశీలవాదులకు విద్యార్థులకు.. చక్కటి కరదీపిక ఈ గ్రంథం. "ఆదిమ సమాజం - బానిస సమాజం ఫ్యూడల్ సమాజం-పెట్టిబడిదారీ సమాజం అవునన్నా కాదన్నా- సోషలిస్ట్ కమ్యూనిస్ట్ సమాజం రాక తప్పదు" అని నమ్మిన పెరుమాళ్ళుగారు నేటి కవులకు, రచయితలకు, కళాకారులకు ప్రచురణకర్తలకు ఆదర్శప్రాయుడు. "ఎవరైనా చరిత్ర సృష్టించవచ్చుగాని, గొప్ప వారు మాత్రమే దీనిని రచింపగలరు" అంటారు ఆస్కార్ వైల్డ్ - ఆ పనిచేసిన పెరుమాళ్ళు గారు ప్రగతిశీల ఉద్యమకారులకు చక్కటి కరదీపిక అందించారు. అభినందనీయులు.



రచన: మువ్వల పెరుమాళ్ళు
పేజీలు: 88/-, వెల: అమూల్యం
ప్రతులకు :జయంతి పబ్లికేషన్స్
కారల్ మార్క్స్ రోడ్డు - విజయవాడ-2

-తంగిరాల చక్రవర్తి

రాజా హైదరాబాదీ "పాగల్ షాయర్"

కవి: రాజా హైదరాబాదీ (ఆశారాజు),
పేజీలు : 108, వెల: రు70/-
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్,
నవోదయ బుక్‌హౌస్, 5-6-363,
ప్లాట్ నెం. 596,
వైదేహినగర్ - వనస్థలిపురం
హైదరాబాద్ - 500070.

ప్రముఖ కవి ఆశారాజు - రాజా హైదరాబాదీ కలం పేరుతో ఈ కవితా సంపుటిని వెలువరించాను. ఝరీ పొయిట్రీ సర్కిల్ ప్రచురించిన ఈ గ్రంథాన్ని కవి తన సహచరి ఎన్. సీతాదేవి (కస్తూరి)కి బహూకరించారు. 31 కవితలున్న ఈ కవితా సంపుటిలో అన్ని కవితలూ మనల్ని ఆలోచింపజేస్తాయి. రవీంద్రభారతీ రమీజాబీ ! (98) కర్ఫ్యూనీడలో (పేజీ 96), చార్‌కమాన్ (84), నవరంగ్ టాకీస్ (పే.71), మెహెబూబ్ కీ మెహెందీ (పేజీ.63) , సంపుటి టైటిల్ పెట్టిన శీర్షిక "పాగల్ షాయర్(పేజీ.7), ఆదాబ్ హైదరాబాద్ (పు. 28), ఈ హైదరాబాద్ నా సుశీలా బాయి (పేజీ. 65), నుమాయిష్ (పేజీ. 86) కవితలు చాలా అద్భుతంగా వున్నాయి. బద్నాం నేపథ్యం/ ఒక తడిగీతం / దిశ/ సారంగి/ రాజూ గైడ్ / లాంటి కవితా సంపుటాలు వెలువరించిన కవి ఆశారాజు ఈ "పాగల్ షాయర్" లో చక్కటి అభివ్యక్తితో నగరంతో పెనవేసుకున్న అనుబంధాన్ని చక్కటి భావాల్లో వెలువరించి 'ఉర్దూ' సాహిత్యాన్ని తెలుగులో జొప్పించి మెప్పించారు. "యేతో ప్యార్‌హై!" కవితలో చివరి పంక్తిలో కవి ఇలా అంటారు. "హం హైద్రాబాదీ హై , హైదరాబాద్ సే ప్యార్ హీ కర్తే." అంటూ కవితను ముగిస్తారు. దాదాపు ప్రతి కవితలోని చివరి వాక్యాలు సామాన్య పాఠకుణ్ని సైతం వెంటాడుతాయి.

ఉదాహరణకు : "కర్ఫ్యూ నీడలో..." (పేజీ.100) కవితలో చివరి వాక్యాలు చూద్దాం. జనంలేని వీధుల్లో జవానుల కాపలా/ ఇళ్ళల్లో ఖైదు చేయబడిన నిస్సహాయ జీవితం నగరమ్మీద కర్ఫ్యూ రెక్క నీడ పడింది.

"ఆఖరు రైలు వెళ్ళి పోయింతర్వాత / రైలు కట్టమీద పట్టాలు చాపుకుని/ సినిమా తార అందమ్మీద తలపెట్టుకుని/ లకిడీకాపూల్ ఆదమరిచి నిద్రపోయింది" లకిడీ కాపూల్ కవితలో... తాన్‌సేన్ బహూకరించిన మంద్రగీతం / హవేలీ లోంచి/ అత్తరు వాసనలా ముసురుతోంది. (పేజీ.11)- పాగల్ షాయర్ కవితలోని ఒక పేరా: ఇలా అన్ని కవితలూ హైదరాబాద్ ప్రాసస్త్యాన్ని చాటుతూ.. గుండెలకు హత్తుకొంటాయి. చక్కటి కవితా సంపుటి.

-ప్రసన్నకుమారి

స్ఫూర్తి ప్రదాత సి.ఆర్ రావు

సరిగ్గా 85 ఏళ్ల కిందట ఐదేళ్ల పిల్లవాడు ఓనమాలు నేర్చుకునేందుకు తెలుగుతల్లి ఒడిలో చేరాడు. విద్యాబుద్ధులను అలవోకగా నేర్చుకుంటూ ఆ తల్లికి ముద్దుబిడ్డ అయ్యాడు. అంకెల గజిబిజితో ఓ పట్టాన అర్థంకాని గణాంకశాస్త్రాన్ని ఔపోసనపట్టి ఆ శాస్త్రానికే బలమైన పునాదుల వంటి సిద్ధాంతాలు రూపొందించగల్గే స్థాయికి ఎదిగారు. ఇంతింతై..వటుడింతయై.. అన్న చందాన ప్రపంచ ఖ్యాతినార్జించిన ఆయన మరెవరో కాదు.. సిఆర్ రావుగా శాస్త్ర ప్రపంచానికి సుప్రసిద్ధులైన ప్రఖ్యాత గణాంక శాస్త్రవేత్త, ఇండియా సైన్స్ అవార్డు గ్రహీత డాక్టర్ కాల్యంపూడి రాధాకృష్ణారావు. కొందరు ఒక చేత్తోనే పనిచేయొచ్చు..మరికొందరు రెండు చేతులా కష్టించవచ్చు..కానీ సిఆర్ రావు అధ్యయన ప్రస్థానాన్ని పరిశీలిస్తే ఆయన నిలువెల్లా శ్రమించారనిపిస్తుంది. ఒకవైపు ప్రాజెక్టు..ఇంకోవైపు ఉద్యోగం..మరో వైపు పరిశోధన పత్రాలు..ఇలా ఆయన ఎక్కడా సమయాన్ని వృధా చేయలేదు. అందుకే 90 ఏళ్ల పడిలోనూ నూతనోత్తేజంతో ఉత్సాహంగా కనిపిస్తారు. ఈ వయసులోనూ పరిశోధకులకు మార్గనిర్దేశనం చేస్తూ..స్వతహాగా శాస్త్ర ఆవిష్కరణలు గావిస్తూ యువతరానికి, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన సిఆర్ రావు గురించి ఈ వారం తెలుసుకుందాం.

ఆధునిక విజ్ఞానశాస్త్ర రంగంలో భారతదేశ కీర్తిని విశ్వాంతరాలకు వ్యాపింపజేసిన జగదీశ్ చంద్రబోస్, శ్రీనివాస రామానుజం, సర్ సివి రామన్, సత్యేంద్రనాథ్‌బోస్, శాంతిస్వరూప్ భట్నాగర్, హోమి జె భాభా, సుబ్రహ్మణ్య చంద్రశేఖర్, విక్రం సారాభాయ్, కె చంద్రశేఖరన్, హరగోవింద్ ఖురానా అంతటి విజ్ఞాన గని సిఆర్ రావు. ఆయన 1920 సెప్టెంబర్ పదో తేదీన ఆంధ్రప్రదేశ్–కర్నాటక సరిహద్దులోని హువిన హడగల్లిలో జన్మించారు. కర్ణాటకలో ఉన్న ఈ ప్రాంతం అప్పట్లో మైసూరు రాష్ట్రంలో ఉండేది. సిడి నాయుడు, ఎ లక్ష్మీకాంతమ్మ ఆయన తల్లిదండ్రులు. వీరికి కలిగిన పది మంది సంతానంలో సిఆర్ రావు ఎనిమిదవ వాడు. తండ్రి ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబం విశాఖపట్నంలో స్థిరపడింది. దీంతో సిఆర్ బాల్యమంతా తెలుగుతల్లి ఒడిలోనే సాగింది. చిన్నతనం నుంచే సిఆర్‌కు గణితశాస్త్రమంటే మిక్కిలి మక్కువ. లెక్కలు చేయడమంటే భలే సరదా. గూడూరు, నూజివీడు, నందిగామ, విశాఖపట్నంలో విద్యాభ్యాసం కొనసాగింది. ఉన్నత పాఠశాల విద్య అనంతరం విశాఖ ఎవిఎన్ కళాశాలలో ఇంటర్మీడియట్ చేరారు. 1940లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గణితశాస్త్రంలో ఎంఎ పట్టా పొందారు. ఆ ఏడాది విశ్వవిద్యాలయ మొదటి ర్యాంకు సిఆర్ రావుదే. ఈ దశలో గణితశాస్త్రంలో పరిశోధన చేయాలని రావు భావించారు. అయితే ఉపకారవేతన దరఖాస్తును అందజేయడంలో జరిగిన జాప్యం వల్ల ఆయన ఆశయానికి తాత్కాలిక బ్రేకు పడింది. అప్పుడు కోల్‌కతాలో ఇంటర్వ్యూకు వెళ్లారు. ఉద్యోగం దక్కలేదు. పనిలోపనిగా కోల్‌కతా ప్రెసిడెన్సీ కళాశాలలోని భౌతికశాస్త్ర విభాగంలో కేవలం రెండే రెండు గదుల్లో ఇమిడిపోయిన భారత గణాంకశాస్త్ర సంస్థ (ఐఎస్ఐ)ను సిఆర్ సందర్శించారు. అక్కడ ఒక ఏడాది శిక్షణా కోర్సుకు దరఖాస్తు చేశారు. సీటొచ్చింది. 1941 జనవరి ఒకటో తేదీన శిక్షణా విభాగంలో ప్రవేశం పొందారు. అదే ఏడాది జులైలో కోల్‌కతా విశ్వవిద్యాలయంలో ఎంఎ (గణాంకశాస్త్రం)లో చేరారు. 1943లో ఎంఎ ఉత్తీర్ణత సాధించడంతో పాటు విశ్వవిద్యాలయ బంగారు పతకాన్ని సాధించి భళా అనిపించారు. అప్పటికే ఆయన గణాంకశాస్త్రంలో అనేక పరిశోధన పత్రాలను వెలువరించారు. 1943లో ఐఎస్ఐలో టెక్నికల్ అప్రెంటీస్‌గా చేరారు. ఒకవైపు పరిశోధనలు కొనసాగిస్తూనే ఐఎస్ఐ శిక్షణా విభాగంలోనూ, కోల్‌కతా విశ్వవిద్యాలయంలోనూ పాఠాలు బోధించారు. దీంతో పాటు భారత గణాంకశాస్త్ర జర్నల్ 'సాంఖ్య' పత్రిక సంపాదకవర్గంలో ప్రొ॥మహల్‌నోబిస్ వద్ద సహాయకునిగా పనిచేశారు. 1946లో ఓ ప్రాజెక్టు నిమిత్తం సిఆర్ రావు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్లాల్సివచ్చింది. అక్కడ ఆ ప్రాజెక్టు కోసం ఫుల్‌టైమ్ పనిచేస్తూనే ఆధునిక గణాంకశాస్త్ర పితామహుడైన ఆర్ఎ ఫిషర్ జెనిటిక్ ప్రయోగశాలలో పనిచేశారు. ఫిషర్ పర్యవేక్షణలోనే సిఆర్ రావు పిహెచ్‌డి పూర్తి చేశారు. ఇదే సమయంలోనే ఆయన తనకు ఎంతో పేరుతెచ్చిన ప్రాజెక్టుల్లో తన వంతు పనిని పూర్తి చేశారు. ఇతర అగ్రగణ్య గణిత మేధావులతో కలిసి క్రామర్–రావ్ అసమానత సిద్ధాంతం, రావ్–బ్లాక్‌వెల్ థియరీ, లంబకోణీయ క్రమానుకం (ఆర్థోగోనల్ ఆరేస్) సిద్ధాంతాలను రూపొందించి గణితశాస్త్రంలో తెలుగువాడి సత్తా చూపారు. 1948లో తిరిగి ఐఎస్ఐకి వచ్చారు. 1949లో 29 ఏళ్ల అత్యంత పిన్నవయస్సులోనే ఆయన ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఐఎస్ఐలోని శిక్షణావిభాగానికి అధిపతిగా పనిచేసి దానిని అభివృద్ధి పథంలో పయనింపజేశారు. అనతికాలంలోనే ఐఎస్ఐ సంచాలకులుగా నియమితులయ్యారు. 'సాంఖ్య' పత్రికకు 1964లో అసిస్టెంట్ ఎడిటర్‌గానూ, 1972లో సంపాదకునిగా బాధ్యతలు చేపట్టారు. 1978లో ఐఎస్ఐ నుంచి వచ్చేసి..పిట్స్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో చేరారు. ఆ తర్వాత 1988లో పెన్సిల్వేనియాలో చేరి గణాంక శాస్త్ర విభాగమైన ఎబర్లీ కుటుంబ పీఠం నిర్వహణా బాధ్యతలు చూశారు. సెంటర్ ఫర్ మల్టీ వేరియంట్ అనాలసిస్‌కు 2001 వరకు సంచాలకునిగా పనిచేశారు. ఐఎస్ఐలో నాలుగు దశాబ్దాల పాటు వివిధ హోదాలలో పనిచేయడంతో గణాంకశాస్త్రంలో అపార అనుభవం గడించారు. ఐఎస్ఐతో పాటు బ్రిటన్, అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల్లో శాస్త్రరంగ అభివృద్ధికి విశేష కృషి చేశారు. పరిశోధన పత్రాలతో పాటు 14 పుస్తకాలను రాశారు. 400 పైగా జర్నళ్లను ప్రచురించారు. ఆయన రాసిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ విశేష ప్రాచుర్యం పొందింది. ఈ గణిత మేధావికి అందిన పురస్కారాలు అన్నీ ఇన్నీ కావు. 1967 నుంచి ఇప్పటివరకు ఆయనను భారత్ సహా 16 దేశాలల్లోని వివిధ విశ్వవిద్యాలయాలు 27 గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. లండన్ రాయల్ సొసైటీ సిఆర్ రావుకు ఫెలోషిఫ్ ప్రదానం చేసింది. అమెరికాలోని నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో ఆయనకు సభ్యత్వం కూడా ఉంది. భారత ప్రభుత్వం పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించింది. శాస్త్రపరిశోధనల్లో ప్రతిభ కనబర్చిన యువశాస్త్రవేత్తలకు రెండేళ్లకోసారి సిఆర్ రావు పేరిట భారత ప్రభుత్వం అవార్డులందజేస్తోంది. 2002లో అమెరికా ప్రభుత్వం నేషనల్ మెడల్ ఆఫ్ సైన్సెస్ పురస్కారాన్ని అందజేసింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి వెళ్లే ఓ రహదారికి మన రాష్ట్ర ప్రభుత్వం సిఆర్ రావు పేరుతో నామకరణం చేసింది. హైదరాబాద్‌ను శాస్త్ర రంగ రాజధానిగా చేయాలన్న తపనతో సిఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్సెస్' అనే శాస్త్ర పరిశోధనా సంస్థను నెలకొల్పారు. భారత్‌లో మాత్రం శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తి సన్నగిల్లుతోందని ఆవేదన చెందుతుంటారు. అయితే హైదరాబాద్‌లోని సిఆర్‌రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ మరో పదేళ్లలో శాస్త్రవేత్తలకు ఓ వేదికలా నిలుస్తుందని, భారత యువతరానికి గణనీయంగా ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. ఆయన ఆకాంక్ష నెరవేరి శాస్త్ర రాజధానిగా భాగ్యనగరి పరిఢవిల్లాలని ఆశిద్దాం.

-అమర్

పదం ఏంటబ్బా...



జవాబు: keyboard, gardener

నత్తగారి నీడ ఏదోచ్!



ఫ్రెండ్స్ ఇక్కడో నత్త భలే బావుందికదా. దాని నీడ కూడా కిందే వుంది. అయితే ఆ నాలుగిట్లో ఏది సరైన నీడో కనిపెట్టాలి.



జవాబు: [illegible]

అమ్మో...ఏంటిది?

నేస్తాలూ...ఇక్కడేదో బొమ్మను ముక్కలు ముక్కలుగా చేసి పడేశారుకదా. వీటికి ఒక ఆకారం ఇస్తే....ఏదో భయంకరమైన ప్రాణి కనిపిస్తుందంట. మరి ఆ పని చేసేయండి. ఆగండాగండి. ముందుగా మీరు ఈ పేపర్‌ను ఏదైనా పల్చపాటి అట్టమీద అతికించండి. తర్వాత బొమ్మ ముక్కలను జాగ్రత్తగా కత్తిరించండి. ఇప్పుడు వాటిని ఒక క్రమంలో పెట్టి చూడండి. ఓకే కదా.





పరుగో పరుగు!

వావ్! చిన్నారులూ...ఈ వ్యోమగామి ఎందుకలా పరిగెడుతున్నాడు. వెనకేదో తరుముతున్నట్టుగా. సరే ఆ విషయం మనకు తెలీదు కాబట్టి... అతను స్పేస్‌షిప్‌లోకి చేరే దారి ఏదో చెప్పండి ప్లీజ్?

నిఖిత వస్తువులెక్కడున్నాయబ్బా...

పాపం చిన్నారి నిఖిత స్కూలు బస్సులోంచి కిందపడింది. ఆమె బ్యాగ్ ఎక్కడో పడిపోయింది. అంతేకాదు! ఆమె జామెట్రీబాక్స్, బుజ్జి టవల్, పెన్ను, వాటర్‌బాటిల్, పెన్సిల్, ఎరేజర్, రూలర్, ఇంకా రెండు పుస్తకాలు...కూడా పోయాయి. అవెక్కడున్నాయో వెతికి సాయం చేద్దామా!

జపం ..జపం...దొంగ జపం

పిల్లలూ...ఇక్కడన్నీ గజిబిజి గీతలు, చుక్కలు కనిపిస్తున్నాయా! అయితే ఇందులో చేపలకోసం దొంగ జపం చేస్తున్నారెవరో. వారిని కనిపెట్టాల్సింది మీరే. అయితే మేం ఒక క్లూ ఇస్తాం. అదేంటంటే... 1 చుక్క వున్న గడిలో నలుపు, 2 చుక్కలున్న బాక్స్‌లో ఇటుకరాయిరంగు అద్దండి చాలు. అప్పుడు ఆ దొంగెవరో తెల్సిపోతుంది.



చుక్కలు కలిపేద్దాం

బుజ్జాయిలూ... మీకు చుక్కలు కలపడమంటే చాలా ఇష్టమంటకదా. ఇదిగో 1 నుంచి మొదలెట్టి 120 వరకు చుక్కలు కలిపేయండి. కుందేలు పక్కనే వున్నదెవరో కనిపెట్టండి.



మాటల కోట - 23

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి



నిలువు :

1. పాము (4)
2. గుండ్రని, వలయం (2)
4. కోపం, కక్ష, పగ (2)
5. వేసవి తాపానికి విరుగుడు ఈ నీళ్లకాయ (4)
6. తొలినుంచీ (3)
10. శూన్యం, అంతరిక్షానికి మన మాతృక (3)
11. వీధి, వ్యాపార కూడలి (3)
14. కిందనుంచి కదలడం, చలనం (4)
15. తగాదా (3)
16. గోడకు వేళ్లాడే కాలసూచికేగానీ కాలపట్టిక కాదు. కొందరు చేతికి కట్టుకుంటారు (4)
20. వర్షం పైనుంచి కాదు కింద నుంచి కురిసిందిక్కడ (2)
21. కింద నుంచి పైకెళ్లిన సొమ్ము, డబ్బు (2)

అడ్డం :

1. రంగనాయకమ్మ రామాయణం (4)
3. నిరుపయోగమైనదానిని ఇలా దంచుతాం!(4)
7. స్త్రీ, బాణం తాడు (2)
8. అడుగు భాగం (3)
9. తిరగబడిన పెద్దపాత్ర, వేడెక్కు
12. రూపం (3)
13. ఇష్టం లేకపోవటం, చికాకు పడుట (3)
17. దారి మార్చిన కనికరం, దయ (2)
18. చెరువు, సరస్సు (3)
19. పాఠశాలే తెలుగువాడి వాడుక (2)
22. విశ్వనాథ సత్యనారాయణ రామాయణం (4)
23. చీకటి (4)

మాటలకోట - 22 జవాబు

1 కు	టీ	2 రం		3 ఊ		4 అ	దు	5 ను
ను		6 అం	గ		7 నా	ర		దు
8 కు	9 లు	కు				10 కు	11 రా	ప
	తే		12 ప	తా	13 కం		ము	
14 క			త		ద			15 వి
	16 మే		17 నం	ద	కం		18 మీ	
19 అ	లు	20 పు				21 గు	రు	22 వు
తు		23 లు	వే		24 వా	న		ద
25 కు	దు	పు		26 ఓ		27 పం	జ	రం

బుల్లి ప్రపంచం

ఏంటిది? మనంగానీ ఏదైనా లిల్లీపుట్ ప్రపంచంలోకి అడుగెట్టామా! అనిపించినా ఈ ప్రాణులదీ మన ప్రపంచమే. ఆ బుల్లి శునకం వుంది చూశారూ. అది సింపుల్‌గా 12.4 సెంటీమీటర్ల పొడవు, 1.4 పౌండ్ల బరువు వుంది. ప్రపంచంలోకెల్లా అతి బుల్లి కుక్కగా గిన్నిస్ రికార్డులకెక్కింది. ఇక చిన్ని సర్పం గురించి. అదీ అంతే. నాలుగు అంగుళాల కంటే తక్కువ పొడవుంటుంది. కరేబియన్ ఐలాండ్‌లో కనిపించింది. చూడ్డానికి నూడుల్ లా సన్నగా వున్నా పామేనండీ బాబూ. బుజ్జి చేప వుంది చూశారూ! ఇది 7.9 మిల్లీమీటర్ల పొడవుంది. సమత్రా దీవిలో దర్శనమిచ్చింది. చిన్ని గుర్రం 48.18 సెంటీమీటర్ల పొడవుంటుంది. దీని వయసెంతో తెల్సా! ఐదేళ్లే. అరచేతిలో ఆసీనురాలైన మార్జాలం ఎత్తు 15.5 సెం.మీ, పొడవు 49 సెంమీ. ఇంక ఈ బుల్లి ఊసరవెల్లి పొడవు 1.2 సెంమీ. మడగాస్కర్ దీవిలో కనిపించి ఆశ్చర్యపరచింది. ఈ బుల్లి బల్లి 16 మిమీ పొడవుందంతే. అదిగో ఆవును చూశారా! సింపుల్‌గా దాని ఎత్తు 81 సెంమీ. ఇక చివరిగా సీహార్స్ పొడవెంతో తెల్సా! 16 మిమీ. పసిఫిక్ మహాసముద్రంలో దీని నివాసం.





Amara Raja
POWERED BY INNOVATION



At Amara Raja, We believe that what is good for the environment is good for us. And for years, we've been successful in finding new ways to make a difference each day. Perhaps that's why we are an ISO 14001 certified company and the leaders in environment-friendly battery technology.

Karakambadi - 517 520, Tirupati, Andhra Pradesh, India.